




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 11 | ది. 8-4-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 11 | Date : 8-4-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |


# పాఠ్యాంశాలు నవీకరణ

- కాలేజీ విద్య రీ-ఓరియెంటేషన్
- ఉచిత ఇళ్ల స్థలాల పంపిణీ వేగవంతం కావాలి
- విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరగకూడదు
- ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- అవేర్ 2.0 మొబైల్ యాప్ లాంఛ్ చేసిన ముఖ్యమంత్రి



**అమరావతి,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పథకాలు.. కార్యక్రమాలను పక్కా ప్రణాళికలతో అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు.. సంతృప్తి కలిగించే రీతిలో సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునే విషయంలో ఎలాంటి జాప్యమూ జరగకూడదని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంగళవారం ఆర్టీజీస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఈ ఏడాదిలో మరోసారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నాం. ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ వేగంగా పనిచేయలి. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షలకు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలి. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే విషయంలో ఎక్కడా ఆలస్యం కాకూడదు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా ఇళ్ల నిర్మాణం చేపడుతున్నాం.. లబ్దిదారుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. ఇది కొనసాగాలి. ఇళ్ల నిర్మాణంతోపాటు... ఇంటి స్థలాల పంపిణీ ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించాలి. సుమారు 2 లక్షల మంది ఇళ్ల స్థలాలు కోరినట్టు సర్వేలో తేలింది. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇళ్ల నిర్మాణాన్ని ఎంత వేగంగా చేపడుతున్నారో.. ఇళ్ల స్థలాల పంపిణీని కూడా అదే స్థాయిలో చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఇక వర్షాకాలంలో ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలకు ఇసుకను ఉచితంగా ఇస్తున్నాం. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని వదులుకుంటున్నాం. రీచుల వద్ద, స్టాక్ యార్డుల వద్ద రవాణ పేరుతో కానీ... ఇతర పేర్లతో ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేదు. దీనిపై పటిష్ట నిఘా పెట్టాలి' అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**కాలేజ్ కరిక్యులంను రీ-స్ట్రక్చర్ చేయాలి..** "కాలేజీ విద్యను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలి. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కాలేజీ విద్యను రీ-ఓరియేంటేషన్ చేయాల్సి ఉంది. ఈ మేరకు అధ్యయనం చేయండి. యూనివర్శిటీలతో నిత్యం అనుసంధానం చేసుకోవాలి. ట్రెడిషన్ కోర్సులతో పాటు... డిమాండ్ ఉన్న కోర్సులను, కొత్త కరిక్యులంను ప్రవేశపెట్టేలా కసరత్తు చేయాలి. ఈ మేరకు కరికుల్యంను రీ-స్ట్రక్చర్ చేసేలా చూడాలి. అలాగే యూనివర్శిటీల ర్యాంకింగులు కూడా మరింతగా పెరగాల్సి ఉంది. విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటీతోపాటు... మిగిలిన యూనివర్శిటీలు కూడా ర్యాంకింగులను మరింతగా పెంచుకోవాల్సి ఉంది. ఇదే సందర్భంగా హయ్యర్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ కూడా మరింత యాక్టివ్‌గా ఉండాలి. ఈ మేరకు విద్యా శాఖ అధికారులు కృషి చేయాలి. మధ్యాహ్న భోజన పథకం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు కానీ... విమర్శలు కానీ రాకూడదు. శాప్ విభాగం తన యాక్టివిటీని మరింత పెంచుకోవాలి. 5కే రన్ వంటి కార్యక్రమాలు చేపట్టాలి. ప్రజల్లో, యువతలో ఆరోగ్య రక్షణ పట్ల అవగాహన కల్పించేలా శాప్ చర్యలు చేపట్టేలా శాప్ చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. ప్రజల్లో అవగాహన కల్పించాలి. ట్రిపుల్ రైడింగ్ వల్ల ఎక్కువ ప్రమాదాలు.. మరణాలు జరుగుతున్నాయి. ఇలాంటి వాటిని నివారించాలి. కఠినంగా నిబంధనలు అమలు చేయడానికంటే ముందు... ప్రజలను ఎడ్యుకేట్ చేయాలి. హెల్మెట్ వల్ల ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. ట్రాఫిక్ నిబంధనలు తమ కోసమేననేది ప్రజలు అర్థం చేసుకునేలా అవగాహన కల్పించాలి. విద్యుత్, కేబుల్ తీగలు కిందకు వేలాడుతున్న కారణంగా అగ్ని ప్రమాదాలు జరిగి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటివి ఇకపై జరగడానికి వీల్లేదు' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**పిడుగుపాటుపై మరింత అప్రమత్తత అవసరం..** 'పిడుగు పాటుకు ప్రజల ప్రాణాలు పోకూడదనే ముందస్తుగా అలెర్ట్ మెసేజ్‌లు పంపిస్తున్నాం...అయినా అక్కడక్కడా మరణాలు సంభవిస్తున్నాయి. టెక్నాలజీని వినియోగిస్తున్నాం... కానీ ప్రజల్లో దానిపై అవగాహన కలిగించేలా చేయకుంటే ఏం ఉపయోగం...? ఫోన్లల్లో మెసేజీలు పెట్టడమే కాదు... క్షేత్ర స్థాయిలో ఉన్న సిబ్బందినీ అలెర్ట్ చేయాలి. అలాగే ఫలానా టవర్ లోకేషన్ పరిధిలో పిడుగులు పడే ప్రమాదం ఉందని నెట్ వర్క్ ద్వారా ప్రజలకు తెలియచేసేలా చూడాలి' అని సీఎం ఆదేశించారు. సమీక్ష అనంతరం ఆర్టీజీఎస్ రూపొందించిన అవేర్2.0 మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆడిట్ శాఖ దేశంలోనే నెంబర్ వన్

గుజరాత్ ఆడిట్ శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** ఆన్ లైన్ ఆడిటింగ్ లో అత్యుత్తమ ప్రమాణాలతో తెలంగాణ ఆడిట్ శాఖ దేశంలో నెంబర్ వన్ గా నిలిచిందని వరుసగా గత మూడుసార్లు దేశంలో నెంబర్ వన్ ర్యాంకు సాధించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్రంలో ఆన్ లైన్ ఆడిటింగ్ వ్యవస్థను పరిశీలించేందుకు వచ్చిన గుజరాత్ ఆడిట్ శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. గుజరాత్ నుంచి ప్రత్యేకంగా వచ్చిన ఉన్నతాధికారులందరికీ సాదరంగా స్వాగతం పలుకుతున్నాను, తెలంగాణ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు అత్యంత బలంగా ఉన్నాయని డిప్యూటీ సీఎం గుజరాత్ అధికారులకు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆడిట్ శాఖ పనితీరు అధ్యయనానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలను అందిస్తాం రాష్ట్రంలో జరుగుతున్న విషయాలను అర్థం చేసుకోవడానికి మా అధికారులు పూర్తిగా సహకరిస్తారని గుజరాత్ అధికారులతో డిప్యూటీ సీఎం తెలిపారు. గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలోని పలు గ్రామపంచాయతీలను సందర్శించి ఆన్లైన్ వ్యవస్థను అధ్యయనం చేస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో ఆడిటింగ్ వ్యవస్థ పారదర్శకంగా, సమర్థవంతంగా కొనసాగుతుందని గుజరాత్ అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తాన్య , తెలంగాణ ఆడిట్ శాఖ డైరెక్టర్ నరసింహన్ తదితరులు పాల్గొన్నారు.

# పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా ఏపీ అగ్నిమాపక విపత్తు నిర్వహణ శాఖ

- అధునాతన ఫైర్ టెండర్ వాహనాలు, పరికరాలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు





**అమరావతి,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా అగ్నిమాపక విపత్తు నిర్వహణ శాఖను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విపత్తుల సమయంలో పొరుగు రాష్ట్రాలకు సహాయం చేసిన చరిత్ర ఏపీకి ఉందని గుర్తు చేశారు. అమరావతి పరేడ్ గ్రౌండ్‌లో అగ్నిమాపక శాఖ నూతన వాహనాలు, పరికరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. రూ.252.93 కోట్లతో అగ్నిమాపక శాఖ ఆధునీకరణలో భాగంగా రూ.33.25 కోట్ల విలువైన వాహనాలు, వివిధ పరికరాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. రూ.18 కోట్ల వ్యయంతో తొలిదశలో 25 అధునాతన అగ్నిమాపక శకటాలు, రూ.10 కోట్లతో హై ప్రెషర్ పంప్‌లు కలిగిన 40 క్విక్ రెస్పాన్స్ వాహనాలు, రూ.2.49 కోట్లతో 50 ఇన్ ఫ్లేటబుల్ రబ్బర్ బోట్లు, రూ.2.08 కోట్లతో 30 బీఏ సెట్ కంప్రెసర్లను కొనుగోలు చేసింది. వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన అనంతరం.. వాటి గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం కేంద్ర నిధులను సమర్థంగా వినియోగించుకున్నందుకు అధికారులను అభినందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ....ప్రజల ప్రాణాలు కాపాడడానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అమరావతి రాజధానితో పాటు ఇప్పుడు ప్రధాన నగరాల్లో హై రైజ్డ్ బిల్డింగ్‌లు నిర్మాణం అవుతున్నాయని..వాటికి అనుగుణంగా అగ్నిమాపక శాఖ అన్ని విధాలా ఆధునిక పరికరాలు సమకూర్చుకోవాలని సీఎం సూచించారు. అన్ని సవాళ్ళను అధిగమించి... కేంద్ర పథకాలను, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుని శాఖను బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అగ్నిమాపక శాఖ డీజీ పీవీ రమణ, హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# జల సంరక్షణకు కట్టుబడి పని చేద్దాం

- జల్ జీవన్ మిషన్ 2.0లో జల సంరక్షణకు ప్రాధాన్యం
- ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలి
- 100 రోజుల స్పెషల్ డ్రైవ్ కు శ్రీకారం
- భవిష్యత్తు తరాల కోసం నీటిని కాపాడుకోవడం తప్పనిసరి
- 'గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వం' వర్క్ షాపు ప్రారంభించి, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**విజయవాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** 'జలమే జీవం... జీవమే జల సంరక్షణకు మూలం అనే చైతన్యం ప్రతి ఒక్కరిలో రావాలి. సాధారణ ప్రజలు ఇళ్లలో వాడే నీటిని తిరిగి భూమిలోకి పంపే చర్యలు నుంచి వాగులు, వంకలు, నదుల ద్వారా వృథాగా సముద్రంలో కలుస్తున్న నీటిని కాపాడుకునే వరకు ఈ చైతన్యం అందరిలో వెల్లివిరియాల 'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. భూమి మీద మనిషికి అవసరం అయ్యే నీటి శాతం చాలా తక్కువగా ఉంది.. దాన్ని జాగ్రత్తగా కాపాడుకోకపోతే భవిష్యత్తు తరాలకు తీరని అన్యాయం చేసినట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వంపై ఒక రోజు వర్క్ షాపు కానూరులోని ఏపీఎస్ఐఆర్డీ భవన్ లో మంగళవారం ఉదయం మొదలైంది. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. అనంతరం పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ "నీరు ఎక్కడుంటే అక్కడ అభివృద్ధి బాగుంటుంది. ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడతాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవన విధానం మెరుగవడానికి గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార వంటి నదులే జీవనాధారం. వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా దేశంలో ముందు వరుసలో ఉండటానికి మనకు సమృద్ధిగా ఉన్న నీటి వనరులే కారణం. అలాంటి నీటిని సంరక్షించుకునే పెద్ద సవాల్ ఇప్పుడు మన ముందుంది. ఉపరితల జలాలను జాగ్రత్తగా కాపాడుకోవడం, రానురాను తగ్గుతున్న భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. దీనిపై ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలి. భవిష్యత్తును సుందరంగా నిర్మించుకోవాలంటే ప్రతి నీటి చుక్క ఎంత విలువైందో తెలుసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో లభ్యమయ్యే నీటి సంరక్షణ చర్యలు, వృథా అయ్యే నీటిని కాపాడుకునే చర్యలను వేగవంతం చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు మనం భరోసానిచ్చినట్లు అవుతుంది.

**గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థకు ఎన్నో అవరోధాలు..** ప్రతి కుటుంబానికీ తగినంత తాగు నీరు అందించాలనే ఆశయానికి క్షేత్రస్థాయిలో ఎన్నో అవరోధాలు ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తగినంతగా - ఉపరితలంలో లభించే నీరు లభ్యత లేకపోవడం, భూగర్భ జలాలు అడుగంటిపోవడం కీలకమైన సమస్యలుగా ఉన్నాయి. లభ్యతగా ఉన్న నీరు కూడా ఎక్కువగా కాలుష్యం బారిన పడుతోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరి శిఖర గ్రామాల్లో వేసవిలో నీటి సమస్యను తీర్చేందుకు వాటర్ షెడ్ల పునరుద్ధరణకు ప్రణాళికలు వేస్తున్నాం. మారుతున్న సాంకేతికను ఎప్పటికప్పుడు వినియోగించుకొని నీటి కొరత తీర్చేందుకు, నీటి సంరక్షణ చర్యలు చేపట్టేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నాం.


## చేపల చెరువు టెండరు కమ్ / బహిరంగ వేలం లైసెన్సు ఫీజు ప్రకటన

కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, గుడివాడ పట్టణంలో వేంచేసియున్న **శ్రీ వేణు గోపాలస్వామి వారి దేవస్థానము**నకు చెందిన నందివాడ మండలం, పొనుకుమాడు (దండిగానపూడి) గ్రామంలోని ఆర్.ఎస్. నెం. 265/2లో య. 6.13 సెంట్ల చేపల చెరువులో చేపల పెంపకం నిమిత్తం టెండరు కమ్ బహిరంగ వేలం / లైసెన్సు ఫీజు నిమిత్తం 2026-2027 నుండి 2028-2029 (1-6-2026 నుండి 31-5-2029) వరకు అనగా 3 సం॥కు శ్రీయుత ఇన్‌స్పెక్టర్, దేవదాయ ధర్మదాయ శాఖ, గుడివాడ వారి పర్యవేక్షణలో ది. 09-04-2026 గురువారం ఉదయం 11:00 గంటలకు **పొనుకుమాడు గ్రామ సచివాలయం వద్ద కౌలు బహిరంగ వేలము** నిర్వహించబడును.

షరతులు

1. ఈ టెండరు కం బహిరంగ వేలంపాట దేవదాయ ధర్మదాయశాఖ ఉన్నతాధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి దేవస్థానము ఇ.ఒ. వారిచే నిర్వహించబడుచున్నది.
2. దేవస్థానమునకు ఏ విధమైన బకాయిలు ఉన్నవారు గాని, ఇతర ఎట్టి లావాదేవీలు ఉన్నవారు గానీ పాటలో పాల్గొనరాదు. పాట పాడుటకు అర్హత లేనివారిని పాటలో పాల్గొనకుండా చేయుటకు దేవస్థానము ఇ.ఒ. గారికి అధికారము కలదు.
3. పాటలో పాల్గొనదలచినవారు ప్రతి పాటదారుడు పాటకు ముందుగా తనకు గల స్థితిగతులు తెలుపుతూ తనకు గల స్థిరాస్థికి సంబంధించిన దస్తావేజులు మరియు పట్టాదార్ పాస్ పుస్తకములు దాఖలు చేసి ధరావత్తు చెల్లించవలెను. ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ ఇవ్వవలెను.
4. పాటలో పాల్గొను ప్రతి పాటదారుడు పాటకు ముందుగా రూ. 50,000/- ప్రథమ ధరావత్తుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను. శిస్తులు దేవస్థానం పేరుమీద హెచ్చుపాటదారుడే కట్టవలెను.
5. పాట అయిన తదుపరి హెచ్చుపాటదారుడు పాడిన మొత్తం సొమ్ము ధరావత్తుతో కాకుండా చెల్లించవలెను. అట్లు చెల్లించనిచో ధరావత్తు సొమ్మును అపరాధ రుసుముగా భావించి దేవాలయము ఎకౌంటునకు జమచేసి తిరిగి వెంటనే పాట పెట్టబడును.
6. ఈ పాట ఏ కారణము చేతనైనను పాట ఆపుచేయుటకు గాని వాయిదా వేయుటకు గాని దేవస్థానము ఇ.ఒ. గారికి పూర్తి అధికారము కలదు.
7. హెచ్చుపాటదారుడు కౌలు ఆమోదపు ఉత్తర్వులు వచ్చిన తదుపరి పాట చెర్వులో ప్రవేశించు నిర్ణయం.

**గమనిక :** మిగతా పాట షరతులు పాట కాలమందు మరియు శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానము వద్ద కార్యాలయము పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

ఇట్లు

**శ్రీ అంగడాల సత్యప్రసాదు (సతీష్)**
చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి

**సం॥ కె.వి. గోపాలరావు**
కార్యనిర్వహణాధికారి

గుడివాడ, 30-3-2026



## దస్తావేజు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ టౌన్, వటమట, సాయిబాబా టెంపుల్ రోడ్డు, టీచర్స్ కాలనీ, డోరు నెం.59ఎ-18-15, ప్లాటు నెం.65 కాపురస్తురాలు యార్లగడ్డ చంద్రమౌళీ గారి భార్య యార్లగడ్డ పద్మిని అను నేను విజయవాడ సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడిన 1వ పుస్తకం, నెం.3247/1956రు గల ఒరిజినల్ విక్రయ దస్తావేజు మరికొన్ని కాగితములు కలిగిన కవర్‌ను బండికి తగిలించుకొని ది.02-04-2026వ తేదీన గాంధీనగర్‌లో తాలూకా ఆఫీసు ఎదురుగా జిరాక్సు తీయించుకునేందుకు వెళ్లుచుండగా మార్గమధ్యంలో జారివడిపోయినవి. వెంటనే చుట్టుప్రక్కల ఎక్కడ వెదకిననూ ఒరిజినల్ ఇంటి కాగితములు కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9963234160


# జూన్ నాటికి వెలుగొండ పనులను పూర్తి చేయాలి..

- అధికారులకు జల వనరులశాఖ మంత్రి రామానాయుడు ఆదేశం



**గిద్దలూరు,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రధానమైన వెలుగొండ ప్రాజెక్టు పనులను జూన్ నాటికి పూర్తి చేసేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. మంగళవారం ఆయన మార్కాపురం,, గిద్దలూరు ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి ముత్తుముల అశోక్ రెడ్డి, ఎర్రగొండపాలెం తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు లతో కలిసి కొల్లం వాగు నుంచి సొరంగం ద్వారా ప్రయాణించి పనుల పనితీరును స్వయంగా పరిశీలించారు. అనంతరం దోర్నాల టన్నెలు వద్దకు చేరుకొని ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వద్ద వెలిగొండ ప్రాజెక్టు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుపై ప్రతి పది రోజులకు ఒకసారి అడిగి తెలుసుకుంటున్న విషయాన్ని వివరించారు. 70 శాతం హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తయినట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా టన్నేల్ వన్ లో 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని అధికారులకు తెలిపారు. నిర్వాసితులకు చెల్లించాల్సిన 900 కోట్ల రూపాయలను ఏప్రిల్ నుంచి జూన్ వరకు విడతల వారీగా చెల్లిస్తామని వివరించారు. వచ్చే రెండు నెలల్లో పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో ప్రాజెక్టుకు సంబంధించి 1200 కోట్ల బిల్లులు చెల్లించామని వివరించారు. ఇన్ని పనులు ఉన్న వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసినట్లు చెప్పి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాయల మరాఠీని మరిపించేలా వ్యవహరించారని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలను గ్రహించి తమ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, వెలుగొండ ప్రాజెక్టు సీఈ కె.రమేష్, ఎస్ఈ అబు తలీం, ఈఈ కృష్ణారెడ్డి, డీఈ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.ల

## కప్పలదొడ్డి హైస్కూల్ విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేత



**పెడన,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** ఉమ్మడికృష్ణాజిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో క్రీడాభివృద్ధి క్రీడా ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో కప్పలదొడ్డి జడ్పీ స్కూల్ విద్యార్థులకు క్రీడా పరికరాలను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ ఉమ్మడికృష్ణా జిల్లా అధ్యక్షులు బుజ్జి జిల్లా సెక్రటరీ శివ శంకర్ కప్పలదొడ్డి గ్రామ మాజీ సర్పంచ్ కట్ట మునేశ్వర రావు కప్పలదొడ్డి హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు సుధా రాణి పీడీ శాస్త్రి జాతీయ క్రీడాకారుడు, బొమ్మిశెట్టి ప్రభు ఫెడరేషన్ రిఫరీ బోర్డ్ చైర్మన్ మురళి కృష్ణాజిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీడ ట్రెజరర్ బొర్రా రమేష్ జైహింద్ హై స్కూల్ రిటైర్డ్ పిడి మోహన్ రావు కొవతరం ఆర్టీసీ రిటైర్డ్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## పైడా ట్రస్ట్ ఆధ్వర్యంలో 40 లక్షల ఆధునిక అల్ట్రా సౌండ్ మిషన్ అందజేత



**కాకినాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలోని ఎన్ఎఫ్సిఎల్ రోడ్డులో బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్‌లో మంగళ వారం నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక అల్ట్రా సౌండ్ మిషన్‌ను పైడా ట్రస్ట్ వారు అందించారు. సుమారు రూ.40 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ పరికరాలు హై రిజల్యూషన్ పరీక్షలకు ఉపయోగపడనున్నాయి. ఈ కార్యక్రమానికి పైడా ట్రస్ట్ చైర్మన్ పైడా రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ల్యాబ్‌లో సిటీ స్కాన్, డిజిటల్ ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేయడం ద్వారా అబ్డమెన్, ఛెస్ట్, గర్భిణీ స్త్రీల పరీక్షలు సహా పలు రకాల పరీక్షలను తక్కువ ఖర్చుతో నిర్వహించనున్నట్లు బాదం బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ వెంకటరత్నం, పైడా శ్రీనివాస్, పైడా సోమేశ్వరరావు, ఆర్వి రమణమూర్తి, ఏఎస్ఆర్ మోహన్ కుమార్, ఎంఎస్ఎన్ సురేష్, తలారి రామచంద్ర రావు, కొల్లేపల్లి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సారంగిపాలెంలో ఉపాధిహామీ పనులు ప్రారంభం



**పెడన,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** కానూరు పంచాయతీ సారంగిపాలెం గ్రామం లో మంగళవారం జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో చెరువులు కరకట్ట మురుగు నీటి కాలువల ఉపాధి హామీ పనులకు కొబ్బరికాయకొట్టి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ స్వయంగా ఉపాధి పని చేశారు. అనంతరం మాట్లాడుతూ అక్కడ పని చేస్తున్న 270 మంది ఉపాది హామీ కూలీలతో మాట్లాడి పని వివరాలు సదుపాయాల గురించి ఆరా తీశారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్ని పరిశీలించారు. మన కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత గ్రామీణ కుటుంబాలకు సంవత్సరంలో కనీసం 100 రోజుల వేతన ఉపాధిని 125 రోజులకు పెంచిందన్నారు పెంచినందుకు ప్రభుత్వానికి మన గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వర ప్రసాద్ వి ఆర్ ఓ సుబ్బయ్య దాస్ బొమ్మిడి పెద్ద ఏడుకొండలు పీత రాము గణపబత్తుల ఎలిసారావు గోపు వెంకటరమణ బొలిశెట్టి నాని కొక్కిలిగడ్డ ప్రభుదాస్ మోపిదేవి కృష్ణ మూర్తి మోకా నాగరాజు ఆముదాలపల్లి వెంకటేశ్వరావు బొమ్మిడి చిన్న ఏడుకొండలు విజయ్ ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్ ఈవన సత్యనారాయణ గమ్మిడి ఇమ్మనియేలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కవిపురం సహకార సంఘంలో మృతురాలి కుటుంబానికి మట్టి ఖర్చులు అందజేత



**పెడన,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** పెడన మండల పరిధిలోని కొంగంచెర్ల గ్రామాలకి చెందిన పేపేటి ఝాన్సీ రాణి ఈనెల 4 న మృతి చెందారు. ఆమె కవిపురం పిఏసియస్ లో అప్పుదారులుగా ఉన్నారు. దీనితో వారి కుటుంబానికి మంగళవారం నాడు మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 10 వేల నగదును సంఘ ఛైర్ పర్సన్ పుట్టి శ్రీనివాసరావు పర్సన్స్ కటకం సుబ్రహ్మణ్యేశ్వర రావు కాగిత కృష్ణంజనేయులు కవిపురం పంచాయతీ మాజీ సర్పంచ్ పుప్పాల శ్రీరామ మూర్తి (నాని) సొసైటీ కార్యదర్శి జన్యావుల కృష్ణ శంకర్ కొంగంచెర్ల గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేశారు..

# పేదల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి అండ

● రూ. 60 వేల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేసిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం



**రామచంద్రపురం,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో ఒక మహిళకు మెరుగైన వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రామచంద్రపురం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్.) ద్వారా మంజూరైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ. సి.)ను బాధిత మహిళకు అందజేశారు. కాజులూరు మండలం, ఉప్పుమిల్లి గ్రామానికి చెందిన తటపూడి మంగకు వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.60,000 ఆర్థిక సహాయం మంజూరైనట్లు వాసంశెట్టి సత్యం తెలిపారు. ఈ మేరకు అమలాపురంలోని కిమ్స్ కోనసీమ హాస్పిటల్‌లో అవసరమైన చికిత్స అందించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్య పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. మంత్రి సుభాష్ కృషితో సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఈ నిధులతో బాధిత మహిళ మెరుగైన వైద్యం పొందాలని ఆకాంక్షించారు. చికిత్స పూర్తైన అనంతరం ఆసుపత్రి బిల్లులను 90 రోజుల్లోగా సమర్పిస్తే ప్రభుత్వం వాటిని పరిశీలించి సంబంధిత మొత్తం విడుదల చేస్తుందని తెలిపారు. అలాగే ఈ ఎల్ఓసీ లేఖ జారీ తేదీ నుంచి 30 రోజులపాటు చెల్లుబాటు అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు అమలులో తీవ్రంగా విఫలమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

● వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు





**రాజాం,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** రాజాం మండలంలోని, ఒమ్మి మరియు గురవాం గ్రామాల్లో రాజాం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధి హామీ పథకం కూలీలతో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు మాట్లాడుతూ ఈనెల 10,11,12 తేదీల్లో అనంతపురం జిల్లా నడిబొడ్డు నుండి బండ్లపల్లి గ్రామం వం-కు పాదయాత్ర నిర్వహించి, అనంతరం ఆఖరి రోజున భారీ బహిరంగ సభ నిర్వహించినట్లు తెలియజేశారు. రాజాం నియోజకవర్గం ఉపాధి హామీ పథకం కార్మికులు ఈ పాదయాత్ర కార్యక్రమానికి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు కేంద్రంలో బిజెపి పార్టీ అధికారం వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ తీసుకున్న నిర్ణయాల వల్ల గ్రామీణ పేద కూలీలు, చిన్న మరియు సన్నకారు రైతులు అండగా ఉండే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దు చేయడానికి ఈ మోడీ ప్రభుత్వం చూస్తున్నారని మండిపడ్డారు. అలాగే దాని స్థానంలో ఎలాంటి హక్కులు లేని వి.బి.జి రాంజీ పథకాన్ని ప్రవేశపెట్టి వ్యవసాయ కూలీలను మరింత బలహీనత చేయాలని కేంద్ర ప్రభుత్వాల కుట్రతో వారి హక్కులను కాలరాసే విధంగా ముందుకు సాగుతుందని ఇది మంచి పద్ధతి కాదని ధ్వజమెత్తారు. అలాగే కూలీలకు ప్రతి ఏడాది 200 రోజులు పని దినాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు 125 రోజులకు చేపడుతున్నామని గొప్పలు చెప్పడం తప్ప, ప్రచారానికి 300కోట్ల రూపాయలు ఖర్చు చేశారు అన్ని ప్రజా ధనాన్ని ఇలా వృధా చేస్తున్నారని వాపోయారు. ఉపాధి పనులను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి రౌతు దుర్గాప్రసాద్, నియోజకవర్గ కార్మిక సంఘ నాయకులు, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ అమరావతి

● అమరావతికి చట్టబద్ధతపై క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ హర్షం



**కాకినాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ అమరావతి అని క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు మోసా అబ్రహాం హర్షం వ్యక్తంచేశారు.కాకినాడ దుమ్ములు పేటలో గల విక్టర్ రివైవల్ చర్చి నందు పాస్టర్ మోసా అబ్రహాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రే ఫర్ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా ప్రార్ధనలు చేశారు.అనంతరం కాకినాడ నగరంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు పార్లమెంటు ఉభయ సభలు ఆమోదం తెలపడం శుభపరిణామం అని అన్నారు.ఆంధ్రప్రదేశ్ కు రాజధానిగా అమరావతికి ఉభయ సభలలో చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానించడం ప్రతి ఒక్క ఆంధ్రుడు గర్వించదగ్గ విషయమని అన్నారు.అయిదు కోట్ల ఆంధ్రుల ఆత్మ గౌరవ విజయంగా అభివర్ణించారు. అయిదేళ్ల పోరాటానికి, వేలాది రైతుల మొక్కవోని దీక్షకు , పాస్టర్ల ప్రార్ధన ఫలితం దక్కిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రి లోకేష్ కృషి, రాజ్యసభ సభ్యులు సాన సతీష్, ఉభయ సభలు సహకారం వలన ఇది సాధ్యమైందన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు ఇదో కీలక మలుపని, అభివృద్ధికి సంకేతమని వారు పేర్కొన్నారు. సుమారు 200 మంది దైవ సేవకులు పాల్గొని ప్రే ఫర్ ఆంధ్ర ప్రదేశ్ అనే నినాదంతో రాష్ట్ర రాజధాని అమరావతి రాజధానిగా త్వరగా పూర్తి కావాలని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో బిషప్ యెల్చూరి విద్యాసాగర్ దైవ సందేశం అందించారు. కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోజేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రానికి ఇప్పటి వరకు రాజధాని లేకపోవడం చాలా బాధాకరమని అయితే ఇప్పుడు ఆమోదం పొందడంతో రాష్ట్ర ప్రజలకు యువతకు భరోసా వచ్చిందన్నారు. అనంతరం స్టేట్ సెక్రటరీ ఎస్. ప్రభాకర్ ప్రార్ధనతో ముగిసింది. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ రాష్ట్ర, జిల్లాల నాయకులు పి. రత్నబాబు,పి.సాల్మన్ రాజు, ఎబినేజర్ ప్రసాద్, సురేష్ జాన్సన్ ,బి. యేసుదాసు,కె.జార్జి బాబు, ఆకాను, యేసుదాసు, హెలిన్ ప్రభాకర్, జి. ప్రేమనందం తదితరులు పాల్గొన్నారు.

# రికార్డ్ స్థాయిలో పెడన నియోజకవర్గ జనసేన ఉద్యమి సభ్యత్వం నమోదు.!

లింగం నాగేశ్వరావు కు పవన్ కళ్యాణ్ అభినందన.



**పెడన,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ ఉద్యమి కార్యక్రమంలో భాగంగా అతి తక్కువ సమయంలో జిల్లా స్థాయిలో రికార్డ్ స్థాయిలో 6 వేలు పైగా సభ్యత్వాలు నమోదు చేయించిన పెడన నియోజకవర్గానికి చెందిన జనసేన సాధక్ లింగం నాగేశ్వరరావు ని పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు లింగం నాగేశ్వరరావు కి అభినందనలు తెలియజేస్తూ పార్టీ అధికారిక వెబ్సైట్ ఒక ప్రకటన విడుదల చేసింది. నాగేశ్వరరావు కార్యాలయం నుంచి మంగళవారం వెలువడిన పత్రికా ప్రకటనలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు ఉత్సవాల్లో భాగంగా పెడన నియోజకవర్గం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో సభ్యత్వం నమోదు కావడం చూసి తాను ఎంతో గర్విస్తున్నాని అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ప్రజలు మరి ముఖ్యంగా యువత ఎంతో నమ్మకం కలిగి ఉన్నారని రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే పవన్ కళ్యాణ్ నాయకత్వమే శరణ్యం అనే కృత నిశ్చయం కలిగి ఉన్నారని నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. జనసేన ఉద్యమి సభ్యత్వం నమోదు వల్ల పార్టీ సభ్యునిగా గుర్తింపు పార్టీ తలపెట్టే కార్యక్రమాల్లో ప్రాధాన్యత పార్టీ కమిటీల్లో బాధ్యతలు అప్పగింత సభ్యత్వం ఉన్న వారికి మాత్రమే నాయకత్వ బాధ్యతలు వారికి శిక్షణ నాయకులుగా మారేందుకు అవకాశాలే కాకుండా కీలకమైన 5 లక్షల ప్రమాద బీమా ద్వారా సభ్యుల కుటుంబానికి భరోసా పార్టీ ఉంటుందని తెలియజేశారు. రికార్డు స్థాయిలో జనసేన ఉద్యమ స్థాయిలో సభ్యత్వ నమోదు చేసిన జన సైనికులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి లభిస్తున్న విశేష స్పందన చూసి సభ్యత్వ నమోదు గడువు పెంచడం జరిగిందని భవిష్యత్తులో జనసేన పార్టీని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా జనసేన పార్టీలోని ప్రతి కార్యకర్త ముందుకు వెళ్లాలని రాబోయే కాలంలో పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ముందున్న లక్ష్యం అని లింగం నాగేశ్వరరావు తెలిపారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అందరూ అద్భుతంగా పనిచేశారని పని చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా నాగేశ్వరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పల్లెపాలెం హైస్కూల్ నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం...



**కృత్తివెన్ను,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** పల్లెపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీవీ ప్రసాద్ మాట్లాడుతూ ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటామని 1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపించబడిన సందర్భంగా దానిని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ ఏడున ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా కొప్పినీడి సూర్యప్రకాష్ మాట్లాడుతూ అంటూ వ్యాధుల నియంత్రణ, మాతా శిశు ఆరోగ్యం, పారిశుధ్యం మరియు పోషకాహారం వంటి అంశాలపై ప్రపంచవ్యాప్త అవగాహన కల్పించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యం అని మ-సూచి, పోలియో వంటి మహమ్మారులను నివారించడంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ కీలకపాత్ర పోషించిందని మలేరియా కలరా మరియు వ్యాధులను అరికట్టడానికి నిరంతరం కృషి చేస్తున్నదని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ 2 ఎస్ కే డి వి ప్రసాద్ రావు నాగిడి చెన్నకేశవరావు ఉపాధ్యాయులు మురళీకృష్ణ ఏసుబాబు ప్రభ త్రివేణి రేఖ దుర్గా జ్యోతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ కాన్స్టెన్సీ గా తీర్చిదిద్దే దిశగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు

● ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన యార్లగడ్డ





**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు చొరవతో రామన్నగూడెం, వైకుంఠ లక్ష్మీపురం, కాకులపాడు, దండగుంట్ల గ్రామం లో సుమారుగా పది సంవత్సరంలో నుండి ప్రభుత్వ ఆర్టీసీ బస్సు లేకపోవడంతో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. గ్రామాల్లోనే ప్రజలు, పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, నాలుగు గ్రామాల పార్టీ ప్రెసిడెంట్లు మరియు ఉన్నత స్థానంలో ఉన్న నాయకులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షులు దయ్యాల రాజేశ్వరావు మాట్లాడుతూ మోడల్ కాన్స్టెన్సీ గా అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే ధ్యేయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి సి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, జాస్తి భూపతి రావు, అన్నే చైతన్య, చలసాని శ్రీనివాసరావు, యజ్జవరపు వెంకట రంగారావు, మూడు గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16,17,18తేదీలలో జరిగే 17వ ఉరుసు గ్రంథ మహోత్సవాలను జయప్రదం చేయండి

**- రాష్ట్ర లిమ్రా యూత్ ఆర్గనైజేషన్ చైర్మన్ అసిఫ్ పాషా**



**పెదకాకాని,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** పెదకాకాని లోని కరీముల్లా బాబా నిషాని వ్యవస్థాపకులు పఠాన్ మహబూబ్ సుభాని ఆధ్వర్యంలో కరీముల్లా బాబా 17వ ఉరుసు గ్రంథ మహోత్సవాలు ఈనెల 16,17,18వ తేదీలలో మూడు రోజుల పాటు జరుగుతాయని రాష్ట్ర లిమ్రా యూత్ ఆర్గనైజేషన్ చైర్మన్ ఎండి. అసిఫ్ పాషా తెలిపారు.16వ తేదీ గురువారం రాత్రి కంబల్ ఫాతేఫా, 17వ తేదీన గంధం మహోత్సవం , 18వ తేదీన దీపారాధన జరుగుతుందన్నారు. మూడు రోజుల పాటు జరిగే మహోత్సవాలల్లో అసిఫ్ అండ్ బ్రదర్స్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.అందరు మహోత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

## ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన 'ఆదిత్య' విద్యార్థిని



J.MADHURI PRIYA

**కాకినాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** 2026 వ సంవత్సరంలో ఇప్పటి వరకు ప్రకటించిన ఉద్యోగ పరీక్షల తుది ఫలితాలలో ఆదిత్య పోటీ పరీక్షల శిక్షణా సంస్థలో కోచింగ్ తీసుకున్న విద్యార్థిని జె. మాధురి ప్రియ, ప్రతిష్ఠాత్మకమైన జాతీయ సంస్థలైన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్, ది న్యూ ఇండియా అస్యూరెన్స్ కో.లిమిటెడ్ లలో ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినదని ఆదిత్య కాలేజ్ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ డైరెక్టర్ డి.ఎన్. గణేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా జె. మాధురి ప్రియ మాట్లాడుతూ 'ఆదిత్య కాలేజ్ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్' వారి పటిష్టమైన ప్రణాళికతో కూడిన శిక్షణతోనే ఈ విజయం సాధ్యమైందని, ఈ విజయం పట్ల తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధనలో తమ కుమార్తె కృషి, పట్టుదలతో పాటు 'ఆదిత్య' అధ్యాపకుల శిక్షణ కూడా దోహదపడిందని, తమ ఆనందాన్ని తెలియజేస్తూ, తమ కుమార్తె భవిష్యత్తుకు చక్కటి పునాది వేసిన 'ఆదిత్య' యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేసారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో అత్యంత పోటీని అధిగమించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన మాధురి ప్రియను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్.కె. దీపక్ రెడ్డి అభినందించారు.

## పోడూరులో రక్తదాన శిబిరం





**పోడూరు,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం,జిల్లా విద్యాశాఖ, పోడూరు మండల విద్యాశాఖ ల సౌజన్యంతో, రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో , మంగళవారం పోడూరు యం.ఇ.ఓ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరం నందు మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు యాజమాన్యం వారు 21 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పోడూరు మండలం తహసిల్దార్ శ్రీ మౌలానా ఫాజిల్ గారు, ఇన్చార్జ్ ఎంపీడీవో నాగిరెడ్డి గారు, మండల విద్యాశాఖ అధికారులు విజయకుమార్, సూర్యనారాయణ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఇంతేకాక రెడ్ క్రాస్ సొసైటీ కి ఉపాధ్యాయుల నుండి ప్రైవేట్ అనైడేటెడ్ పాఠశాలల యాజమాన్యాల నుండి సుమారుగా 50 వేల రూపాయల విరాళాన్ని సేకరించి, ఈ మొత్తాన్ని రెడ్ క్రాస్ సొసైటీ వారికి అందజేయడం జరిగింది. రక్తదాతలకు పండ్లు,జ్యూసులు ఉపాధ్యాయుల సహకారంతో ఏర్పాటు చేయబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారులను డి.ఇ.ఓ,తహశీల్దార్, ఇన్చార్జి ఎంపీడీవో తదితరులు అభినందించారు.

# దుండిగల్‌లో ఘనంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు!

● మున్సిపల్ ఉపాధ్యక్షురాలు నడికట్ల రోజా ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ. ● దుండిగల్ చర్చి గాగిల్లాపూర్ 214లో మిన్నంటిన సంబరాలు. ● పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేశ్వర్ చారి మరియు సీనియర్ నాయకులు.



**దుండిగల్/గాగిల్లాపూర్, ఏప్రిల్ 7, (వార్తాప్రభ) :**భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఉపాధ్యక్షురాలు నడికట్ల రోజా ఆధ్వర్యంలో దుండిగల్ చర్చి గాగిల్లాపూర్ 214 లో పార్టీ జెండాను ఎగురవేసి, కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. **పార్టీ బలోపేతమే లక్ష్యం** ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో బీజేపీ పోషిస్తున్న పాత్రను కొనియాడారు. కార్యకర్తలే పార్టీకి బలమని, రాబోయే రోజుల్లో దుండిగల్ మున్సిపాలిటీలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేశ్వర్ చారి, సీనియర్ నాయకులు ఆకుల విజయ్, భాను గౌడ్, ఆకుల మల్లేష్, రాజ్ కుమార్, సదానంద్ మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింక్ రోడ్ నిర్మాణంతో ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రజలకు సమయం,ఇంధనం ఆదా అవుతుంది

**లింక్ రోడ్డు ప్రతిపాదనలను అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 7 (వార్తాప్రభ):**చందానగర్ డివిజన్ పరిధిలో జాతీయ రహదారి ఎన్ హెచ్ 65లో బి హెచ్ ఈ ఎల్ కల్వర్టు నుంచి శ్రీదేవి థియేటర్ రోడ్డువరకు ప్రతిపాదించిన లింక్ రోడ్డు పనులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మంగళవారం ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ లింక్ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రజలకు సమయం,ఇంధనం ఆదా అవుతాయని తెలిపారు.ప్రతిపాదనలు త్వరగా సిద్ధం చేసి పనులు ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.శ్రీదేవి థియేటర్ నుంచి అమీన్‌పూర్ వరకు రూ.45 కోట్ల అంచనాతో 2.7 కిలోమీటర్ల పొడవులో 4 లేన్ ప్రధాన రహదారి, 2 లేన్ సర్వీస్ రహదారి విస్తరణ పనులు చేపట్టడం సంతోషకరమని పేర్కొన్నారు. పనుల్లో ఆలస్యం చేయకుండా పక్క ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు.రోడ్డు విస్తరణతో ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కలుగుతుందని చెప్పారు.మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు,డీఈ శిరీష,నాయకులు ,కాలనీ సంఘాల ప్రతినిధులు,స్థానికులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్‌లో వీధి దీపాల సమస్యకు త్వరిత పరిష్కారం



**కూకట్ పల్లి,ఏప్రిల్7(వార్తాప్రభ):**అల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర్ నగర్ డివిజన్ హనుమాన్ నగర్ రోడ్ నంబర్ 14, 15, 16 లో గత కొన్ని రోజులుగా వీధి విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సమస్యను గమనించిన హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మల్లేష్ యాదవ్,కోశాధికారి వీరేష్ తక్షణమే స్పందించారు.వారు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పనిచేయని దీపాలను తొలగించి, వాటి స్థానంలో కొత్త విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.దీంతో ప్రాంతంలో మళ్లీ వెలుగులు నిండాయి.సమస్యను వెంటనే పరిష్కరించిన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## సర్వీస్ వైబ్స్....హెల్పింగ్ హ్యాండ్స్!!

సెల్ఫీ లైఫ్‌లో మునిగిపోయినా
ఒక హెల్ప్ చేస్తేనే నిజమైన స్టైల్
స్టేటస్‌ల కంటే గొప్పది
మన చేతుల నుంచి వచ్చే స్మైల్!!
లైక్స్ కోసం కాదు సేవ
లైఫ్ కోసం చేసే కనెక్షన్
ఒక్క మంచి పని చేస్తే
మారిపోతుంది ఒకరి డైరెక్షన్!!
బిజీ వరల్డ్‌లో కాస్త టైమ్ ఇచ్చి
ఎవరైనా సాయం కోసం
నిలబడితే
మన చిన్న యాక్షన్ కూడా
వాళ్లకు పెద్ద హోప్ అవుతుంది!!
డబ్బు ఉన్నవాడే కాదు హీరో
హెల్ప్ చేసే వాడే రియల్ హీరో
మనసుతో చేసే సేవే



మనిషిని
టాప్‌లో నిలబెడుతుంది!!
హ్యూమానిటీకి అప్‌డేట్ ఇచ్చి
మనమే చేంజ్ మేకర్స్ అవ్వాలి
ప్రతి రోజు ఒక మంచి పని చేసి
సమాజానికి వెలుగులు ఇవ్వాలి
!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని, 9849555485

# పేదలకు కొండంత అండ

● కుత్బుల్లాపూర్ బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నిధుల పంపిణీ! ● మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మూడు లక్షల డెబ్బై రెండు వేల రూపాయల ఆర్థిక సాయం. ● కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ఏడుగురు లబ్ధిదారులకు చెక్కులు. ● పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం - కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్/బాచుపల్లి, ఏప్రిల్ 7, (వార్తాప్రభ) :**అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అభయహస్తం అందించింది. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంజూరైన ఆర్థిక సహాయ పత్రాలను బాచుపల్లిలోని కాంగ్రెస్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.

**లబ్ధిదారుల వివరాలు** శస్త్రచికిత్సల నిమిత్తం మంజూరైన ఆర్థిక సహాయం వివరాలు ఇలా ఉన్నాయి:
లిఎస్. అన్నపూర్ణ (సూరారం కాలనీ) : 45,000/-మహమ్మద్ అజరుద్దీన్ (గురుమూర్తి నగర్) : 50,000/-గెహ్లావుట్ ఘనశ్యామ్ (లాల్ బహదూర్ నగర్) : 60,000/-కర్రోలు భారతి (సుభాష్ నగర్) : 60,000/-బొంతి కుమారి (వెంకటేశ్వర కాలనీ) : 60,000/-ముక్కర్ల హరీష్ (క్రిషి కాలనీ) : 37,500/-గార్దస్ జ్యోతి (షాపూర్ నగర్) : 60,000/-

**ప్రజా సంక్షేమమే పరమావధి** ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. అనారోగ్యం పాలై ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడే పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదన్నారు. బాధితులు తనను సంప్రదించిన వెంటనే స్పందించి, ప్రభుత్వ సహకారంతో ఈ నిధులను మంజూరు చేయించామని తెలిపారు.



కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, రషీద్, సంజీవరెడ్డి, బేకు శ్రీనివాస్, బైరి ప్రశాంత్ గౌడ్, కొలన్ జీవన్ రెడ్డి, బుయ్యని శివ, సంతోష్ ముదిరాజ్, సంపంగి వెంకటేష్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం రాజకీయాల్లో "ఫోర్జరీ" కలకలం!!

● 11వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిత్వంపై ముదిరిన వివాదం ● నకిలీ పత్రాలతో ఎన్నికల బరిలోకి?
● న్యాయం కోసం నిలబడ్డ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్

**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ రాజకీయాల్లో కారంగుల వాణి (రమ్య) ఎన్నికల అభ్యర్థిత్వంపై తలెత్తిన ఫోర్జరీ వివాదం ప్రస్తుతం తీవ్ర కలకలం రేపుతోంది. ఆమె ఎన్నికల్లో పోటీ చేసే క్రమంలో నకిలీ ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, కుల ధృవీకరణ పత్రం, స్టడీ సర్టిఫికేట్‌లతో పాటు అఫిడవిట్‌లో తప్పుడు వివరాలను సమర్పించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అక్రమాలపై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని, ప్రకాష్ నేతృత్వంలో చట్టపరమైన పోరాటం కొనసాగుతుండగా, ఈ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు (డబ్ల్యూ.పీ. నం.10304/2026), పెద్దపల్లి జిల్లా కోర్టు (ఈపీ/ఓపీ నం.1/2026)లో కేసులు నమోదయ్యాయి. దీనిని తీవ్రంగా పరిగణించిన హైకోర్టు ఇప్పటికే సంబంధిత ప్రతివాదులకు నోటీసులు జారీ చేయడంతో ఈ వివాదం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఫోర్జరీ పత్రాలతో ప్రజలను, ఎన్నికల అధికారులను తప్పుదోవ పట్టించిన కారంగుల వాణిని వెంటనే అనర్హురాలిగా ప్రకటించాలని, ఈ అక్రమాలకు సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు బలంగా డిమాండ్ చేస్తున్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాలంటే ఇలాంటి అక్రమాలపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని వారు కోరుతున్నారు. కోర్టు విచారణలో ఉన్న ఈ కేసు ఫలితం 11వ డివిజన్ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించనుంది. మున్సిపల్ ఎన్నికల చరిత్రలో ఈ తరహా ఫోర్జరీ ఆరోపణలు రావడం కార్పొరేషన్ పరిధిలో తీవ్ర చర్చకు దారితీసింది. న్యాయస్థానాల తీర్పుపై ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ నెలకొని ఉంది. అక్రమ పత్రాల సమర్పణపై వెలువడే తుది తీర్పు రాజకీయాల్లో పారదర్శకతకు నిదర్శనంగా నిలుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పోరాటాన్ని పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ చివరి వరకు కొనసాగిస్తామని ప్రకటించారు.

# సీఎం ప్రజావాణి చొరవతో డబుల్ బెడ్ రూం మంజూరు

**లబ్దిదారునికి పట్టా అందజేసిన చిన్నారెడ్డి**
**-సీఎం ప్రజావాణిలో 505 దరఖాస్తులు**



**హైదరాబాద్, ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సీఎం ప్రజావాణి చొరవతో జనార్ధన్- పద్మజ జంటకు డబుల్ బెడ్ రూమ్ మంజూరు కాగా ఆ ఇంటి పట్టాను సీఎం ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం డాక్టర్ జి. చిన్నారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ వేదికగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను అభినందించి జాగ్రత్తగా ఇంటిని చూసుకోవాలని చిన్నారెడ్డి ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం ప్రజావాణి ఇంచార్జ్ చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంటలెక్చువల్స్ అధ్యక్షులు శ్యామ్మోహన్ లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. భువనగిరి జిల్లా మద్దూంపల్లి గ్రామానికి చెందిన జనార్ధన్ నాలుగు దశాబ్దాల క్రితం హైదరాబాదులోని ఖైరతాబాద్ లో నివాసం ఉంటున్నారు డబుల్ బెడ్ రూమ్ కోసం సీఎం ప్రజావాణి లో దరఖాస్తు చేసుకోగా కూకట్ పల్లి లోని కైత్లాపూర్ లో డబుల్ బెడ్ రూమ్ ను మేడ్చల్ - మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.కాగా మంగళవారం జరిగిన 212వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 505 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 170, రెవెన్యూ శాఖకు సంబంధించి 65, ఇందిరమ్మ ఇండ్ల కోసం 156, ప్రవాసి ప్రజావాణికి 05 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 109 దరఖాస్తులు అందాయి.సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్, అదనపు కలెక్టర్ సూర్య ప్రకాష్, ఏ.సీ.పీ. ఉమేందర్,ఎన్.ఆర్.ఐ. సలహా మండలి వైస్ చైర్మన్ మంద భీం రెడ్డి, ప్రవాసి ప్రజావాణి సమన్వయకర్త బొజ్జా అమరేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దాం.

● సమ సమాజ స్థాపనలో యువత ముందుండాలి. ● ఏప్రిల్ 10వ తేదీన పూలే కాంస్య విగ్రహావిష్కరణ ● జవహర్ నగర్ మహనీయుల ఉత్సవ కమిటీ.





**జవహర్ నగర్, ఏప్రిల్ 7: (వార్తా ప్రభ)**మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా పనిచేసి సమ సమాజ స్థాపనలో జవహర్ నగర్ యువత ముందుండాలని, ఈనెల 10వ తేదీన జరిగే మహాత్మా జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి జవహర్ నగర్ నుండే కాక జిల్లా నుండి పెద్ద ఎత్తున యువత తరలిరావాలని జవహర్ నగర్ మహనీయుల ఉత్సవ కమిటీ పేర్కొంది. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో ఈనెల 10వ తేదీన సాయంత్రం 5 గంటలకు విగ్రహ దాత కాయిత రాజు యాదవ్ ఆధ్వర్యంలో, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజలు మేధావులు, ప్రజాసంఘాల నేతలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, భారతీయ సంఘసంస్కర్త, విద్యావేత్త ఆధునిక యుగంలో కుల నిర్మూలన ఉద్యమాలకు బీజం నాటిన సామాజిక విప్లవయోధుడు, సత్య శోధక్ సమాజ్ స్థాపకుడు, వ్యవస్థాపకుడు, ఇల్లాలు చదువు... ఇంటికి వెలుగు అనే సామాజిక భావనను పెంపొందించిన దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఈనెల 10వ తేదీ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు అంబేద్కర్ నగర్ లో కన్నుల పండుగగా జరుపుతున్నామని ఈ కార్యక్రమానికి సబ్బండ వర్గాల ప్రజలు, పెద్ద ఎత్తున తరలిరావాలని తద్వారా ఆ మహనీయుని ఆశయాల కనుగుణంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కమిటీ సభ్యులు జవహర్ నగర్ లోని ప్రముఖులకు, పోలీసు అధికారులకు, అధికారులకు, నాయకులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులు మండల సురేందర్, మొగిలి పాక పరుశరాం, మాజీ మేయర్ మేకల కావ్య, కాంగ్రెస్ అధికార ప్రతినిధి మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, సత్యం, ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు, సామాజిక సేవకుడు బూడిద వెంకటేష్, సోమాచారి, తూ టి శ్రీనివాసులు, వెంకటాచారి, విగ్రహ దాత కాయిత రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రుల రాజధాని అమరావతి.. పిచ్చోళ్ల రాజధాని మావిగన్

- అమరావతికి జై.. మావిగన్ కు నై
-అందుకే మావిగన్ అంటూ అమరావతిపై కుట్రలు
- మైలవరం ఎమ్మెల్యే వసంత ఘాటు వ్యాఖ్యలు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 7 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రుల రాజధాని అమరావతి అయితే, పిచ్చివాళ్ల రాజధాని మావిగన్ అని మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. కొండపల్లి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ప్రజా దర్బార్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాజధాని అమరావతి మన హక్కు అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎప్పటినుంచో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పుడు అభివృద్ధి చెందుతుందన్నారు. మన రాష్ట్రం, మన ప్రాంతం అభివృద్ధి చెందడం జగన్ కు ఇష్టం లేదని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్న వారిని ప్రజలే నిలదీయాలని పిలుపునిచ్చారు. అమరావతిపై జగన్ కుట్రలు సాగవన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అమరావతిపై కుట్రలు చేసినందుకు 151లో 5 పీకి 11 ఉంచారని, ఇదే కొనసాగితే ఎటు పీకినా ఒకటే మిగులుతుందని ఎద్దేవా చేశారు. మావిగన్ అంటూ జగన్ జిల్లాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. జగన్ చెప్పిన రెండు ప్రాంతాలు అమరావతిలో విలీనం అయ్యాయన్నారు. మచిలీపట్నంలో పూర్తి అభివృద్ధి జరుగుతుందని చెప్పారు.

# వార్తా ప్రభ
# హైదరాబాద్

# గౌతమ్ మోడల్ పాఠశాలను సీజ్ చేయండి

**అధికారులకు ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్.వినతి**





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 6 : (వార్తాప్రభ):**మదీనాగూడ మైత్రినగర్‌లోని గౌతమ్ మోడల్ పాఠశాలను సీజ్ చేసి యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఏఐఎఫ్‌డీఎస్ నాయకులు మెమోరండం సమర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి మాట్లాడుతూ పాఠశాలలో ఫీజుల దోపిడీ తీవ్రంగా కొనసాగుతోందని ఆరోపించారు.పలుమార్లు ఎంఈఓకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు. ప్రతి ఏడాది 15 నుంచి 30 శాతం వరకు ఫీజులు పెంచడమే కాకుండా, పుస్తకాలు,యూనిఫాం పేరుతో అదనపు భారం మోపుతున్నారని తెలిపారు.ఫీజులు పూర్తిగా చెల్లించకపోతే విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నారని, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవర్తన కూడా అభ్యంతరకరంగా ఉందని విమర్శించారు.కాబట్టి గౌతమ్ మోడల్ స్కూల్‌పై కఠిన చర్యలు తీసుకుని గుర్తింపు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 7 (వార్తాప్రభ):**ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తారానగర్ వీకర్ సెక్షన్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.చందానగర్‌కు చెందిన స్మిత దంత వైద్యశాల సహకారంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.డాక్టర్ శ్రీధర్ రెడ్డి,డాక్టర్ స్వాతి, డాక్టర్ భువన ఆధ్వర్యంలో దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, టూత్‌పేస్టలు, బ్రష్‌లు పంపిణీ చేశారు. రోజుకు రెండు సార్లు బ్రష్ చేయడం, ఆహారం తీసుకున్న వెంటనే నోరు శుభ్రం చేసుకోవడం అలవాటు చేసుకోవాలని వైద్యులు సూచించారు.ఈ సందర్భంగా తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు.నిత్య వ్యాయామం,పౌష్టికాహారం,పరిశుభ్రతతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఉపాధ్యాయులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా అర్జీలను పరిష్కరించాలి

**-మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి**



**మల్కాజ్ గిరి,ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ చంద్రావతి తో కలిసి కలెక్టరు (177) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ. కాలేష **జవహర్ నగర్, ఏప్రిల్ 07:(వార్తా ప్రభ)**

# వక్ఫ్ బోర్డు సమస్యలు పరిష్కరించండి

## అధికారులకు ఏం.ఎల్. ఏ. మర్రి రాజశేఖరరెడ్డి వినతి



**మల్కాజ్‌గిరి, ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మల్కాజ్‌గిరి నియోజకవర్గం లోని పలు కాలనీలలో నివసిస్తున్న ప్రజల గృహ ఆస్తులపై ఉద్భవించిన వక్ఫ్ బోర్డు సమస్యల పరిష్కారం కోసం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజమతుల్లా హుస్సేన్, సీ.ఈ.ఓ. మహమ్మద్ అసదుల్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తప్పుగా నమోదైన సర్వే నంబర్ల భూములపై వక్ఫ్ బోర్డు చేసిన క్లెయిమ్స్ వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే వివరించారు. సంబంధిత ఆస్తులు పూర్తిగా చట్టబద్ధంగా కొనుగోలు చేయబడినవని, వాటికి సంబంధించిన సేల్ డీడ్లు, లింక్ డాక్యుమెంట్లు, పహాణి పత్రాలు తదితర ఆధారాలు ఉన్నాయని తెలిపారు.అదనంగా, ఈ భూములు మల్కాజ్‌గిరి పరిధిలో కాకుండా ఇతర ప్రాంత పరిధిలోకి వస్తాయని హైకోర్టు కేసులు, కలెక్టర్ మరియు సర్వే అధికారుల ఉత్తర్వులు స్పష్టంగా పేర్కొన్నాయని ఆయన వివరించారు. అయినప్పటికీ, వక్ఫ్ బోర్డు ఈ సర్వే నంబర్లను 22-ఏ నిషేధ జాబితాలో చేర్చడం వల్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సంబంధిత సర్వే నంబర్లను 22-ఏ జాబితా నుండి తొలగించి ప్రజలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే చైర్మన్‌ను కోరారు. సమస్యను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని వక్ఫ్ బోర్డు చైర్మన్ మరియు సి.ఈ.ఓ.హామీ ఇచ్చారు.ఈ చర్యల ద్వారా మల్కాజ్‌గిరి ప్రజల ఆస్తి హక్కుల పరిరక్షణకు ఎమ్మెల్యే గారు కట్టుబడి ఉన్నారని స్పష్టమైంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు హేమంత్ పటేల్, అరుణ్ రావు, గౌస్ ఇమ్రాన్, సంపత్ యాదవ్, శివ సాయి యాదవ్, బాబు రావు, మల్కాజ్‌గిరి కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# పశ్చిమ ఆసియా యుద్ధం ప్రపంచానికి ముప్పు

## యుద్ధ విరమణ చెయ్యాలి - యూటీయఫ్, జెవివి



**గిద్దలూరు, ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రస్తుతం పశ్చిమ ఆసియాలోని ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడిని ఖండిస్తున్నట్లు తక్షణమే అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ విరమణ చర్యలు తీసుకోవాలని కోరుచున్నట్లు యూటీయఫ్ సీనియర్ నాయకులు మీగడ వెంటేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం గిద్దలూరు యూటీయఫ్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి డా. మొర్రి పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత 38 రోజులుగా జరుగుతున్నా అమెరికా సామ్రాజ్యవాదం నేడు ప్రపంచానికి ముప్పుగా మారిందన్నారు. అనేక దేశాలు గ్యాస్, ఆయిల్ కొరతతో ఆర్థిక సంక్షోభంలో కురుకుపోయాయని, హార్మోజ్ జలసంధి ద్వారా జరిగే ఇంధన సరఫరా ఆగిపోవడంతో, ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. దానితో మన దేశంలో కూడా ఎరువులు, విద్యుత్, పారిశ్రామిక రంగాలు, హోటల్ పరిశ్రమ భారీగా దెబ్బ తిన్నదని తెలిపారు. ఈ ప్రభావం నిత్యావసర వస్తువులపై పడే అవకాశం ఉందని తెలిపారు. అంతర్జాతీయముగా చమురు ధరల దాటికి రూపాయి విలువ డాలర్ తో ?95 లకు పడిపోయిందని. దానితో దేశంలో దిగుమతులు పెరిగి ఎగుమతులు తగ్గి, వాణిజ్య లోటు భారీగా పెరిగిందన్నారు.తద్వారా విదేశీ అప్పులు కూడా పెరిగిపోతున్నాయి అన్నారు. జెవివి నాయకులు స్వరూపరెడ్డి మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదంతో మొన్న వెనుజుల అధ్యక్షులు మధురోను, అతని భార్యను దౌర్జన్యంగా ఎత్తుకెళ్లి అమెరికా లో జైల్లో బంధించడం, తదుపరి క్యూబా, మెక్సికో, గ్రీన్ ల్యాండ్ అని ప్రకటించడం చూస్తుంటే అమెరికా అన్ని దేశాలను స్వాదీనం చేసుకుని ఏకచత్రాధిపత్యంగా ప్రపంచాన్ని ఏలాలని చూస్తున్నట్లు ఉంది అన్నారు. కాబట్టి ఐక్య రాజ్య సమితి జోక్యం చేసుకుని యుద్ధాన్ని ఆపే చర్యలు తీసుకోవాలని, ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభం నుండి కాపాడాలని కోరుచున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత ఉద్యోగుల సంఘం అద్యక్షుడు రవీంద్రారెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టీ ఆవులయ్య, యుటీయఫ్ మాజీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు వేమయ్య, జయచంద్ర రెడ్డి, బాల వెంకటేశ్వర్లు మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మూల్యాంకనం కేంద్రాన్ని సందర్శించిన ఆర్జెడి నాగమణి.



**మచిలీపట్నం ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం లేడీ యాంప్తిల్ పాఠశాలలో ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం జరుగుతోంది. రెండవ రోజు జరుగుతున్న పదవ తరగతి పరీక్షా మూల్యాంకన కార్యక్రమాన్ని పరిశీలించేందుకు స్పాట్ కేంద్రాన్ని ఆర్జేడీ నాగమణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మూల్యాంకన ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు.మూల్యాంకనం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఉపాధ్యాయులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని ఆమె సూచించారు. కేంద్రంలో ఉన్న సదుపాయాలను పరిశీలించి అవసరమైన సూచనలు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యువి సుబ్బారావు , ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ కేశినేని ను కలిసిన బార్ అసోసియేషన్ నాయకులు

## బార్ అసోసియేషన్ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చిన ఎంపీ చిన్ని





**విజయవాడ ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి):** విజయవాడ బార్ అసోసియేషన్ నాయకులు విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని)ని గురునానక్ కాలనీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులుగా అత్యధిక మెజారిటీతో ఎన్నికైన సీనియర్ న్యాయవాది చలసాని అజయ్ కుమార్ నేతృత్వంలో విజయవాడ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులు వి లక్ష్మీనారాయణ, వీ కిరణ్ కుమార్, గవర్నింగ్ బాడీ సభ్యులు పలువురు ఎంపీ ని కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని ఇటీవల జరిగిన ఎన్నికలలో స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు గా అత్యధిక మెజారిటీతో గెలిచిన చలసాని అజయ్ కుమార్ తో పాటుగా విజయవాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. విజయవాడ బార్ అసోసియేషన్ తరపున ఎంపీ కేశినేని చిన్ని ను అసోసియేషన్ ప్రతినిధులు సత్కరించారు. విజయవాడ బార్ అసోసియేషన్ సమస్యలను ఎంపీ కేశినేని చిన్నికి అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులు వివరించారు. బార్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, త్వరలోనే ఎంపీ ఫండ్స్ నుంచి నిధులను విడుదల చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. న్యాయవాదులు తెలిపిన కొన్ని సమస్యలు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండటంతో ఆయా సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంపీ కేశినేని శివనాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యెర్నేని వేదవ్యాస్, పిళ్ళ శ్రీనివాసరావు, బి. లెనిన్, ముష్టి శ్రీకాంత్, జి రమా తేజ, కె . ఇందిరా, ఇ. ఉషాజ్యోతి, వి. పద్మజ, చాట్ల రాజశేఖర్ ఉన్నారు.

# సమస్యల తక్షణ పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

### కొండపల్లిలో ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 07(వార్తా ప్రభ ప్రతినిధి):** సమస్యల తక్షణ పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. కొండపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో మంగళవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యలను తెలుసుకున్నారు. 60 మంది అర్జీలు సమర్పించారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే క్షుణ్ణంగా విని, వాటికి సంబంధించిన అర్జీలను స్వీకరించారు. సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. హౌసింగ్, రెవెన్యూతో పాటు వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యం... జనహితమే మనహితం అన్న నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. కొండపల్లిలో శ్మశానవాటిక అభివృద్ధితో పాటు వివిధ సమస్యలపై చర్చించి, అందరూ ఐకమత్యంగా ఉండాలని సూచించారు. జననివాస ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు లేని చోట తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అలాగే ప్రజలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా కృషి చేస్తామని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పెరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నేరగాళ్లపై ఉక్కుపాదం!!

● బాధితులకు సత్వర న్యాయం ● పెండింగ్ కేసులకు చెక్ ● టెక్నాలజీతో నేర నియంత్రణ రికవరీ పెంచండి.. బాధితుల్లో నమ్మకం నింపండి ● గంజాయి, జూదంపై ఉక్కుపాదం ● రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అంబర్ కిషోర్ ఝా నేతృత్వంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో శాంతిభద్రతల పరిరక్షణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పాత కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, దర్యాప్తులో జాప్యాన్ని ఏమాత్రం సహించబోమని అధికారులకు సీపీ స్పష్టం చేశారు. బాధితులకు సకాలంలో న్యాయం అందించేందుకు న్యాయాధికారులతో సమన్వయం పెంచుకోవాలని, నేర పరిశోధనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించాలని ఆదేశించారు. దొంగతనాల నివారణకు రికవరీ శాతాన్ని పెంచాలని, పాత నేరస్థులపై హిస్టరీ షీట్లు తెరిచి నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలు, వ్యాపార సముదాయాల్లో ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటును ముమ్మరం చేయాలని, ఇప్పటికే ఉన్న కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి స్టేషన్ పరిధిలో బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, సంబంధిత శాఖల సహకారంతో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకగా చేపట్టిన “అరైవ్-అలైవ్” కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సీపీ తెలిపారు. మహిళలు, వృద్ధులు, చిన్నారుల భద్రత విషయంలో రాజీ పడకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. బ్లూ కోట్స్, పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశిస్తూ, పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఈ సమావేశంలో పాల్గొన్న డీసీపీలు, ఏసీపీలు, ఇతర ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు.

# రామగుండంలో ఇందిరమ్మ రాజ్యోత్సవం!!

## పేదల సొంతింటి కల సాకారం

## గూడు లేని పేదవాడికి అండగా ప్రజా ప్రభుత్వం

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖనిలోని 54వ డివిజన్ జవహర్ నగర్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మంగళవారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్యలతో కలిసి శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే ధ్యేయంగా పనిచేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని స్పష్టం చేశారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ఈ పథకం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని ఆయన ఆకాంక్షించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజల మధ్య ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా సాగింది. పేదలకు గూడు కల్పించడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. చివరగా కార్పొరేటర్ ముస్తఫా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# క్యాంపస్ సెలక్షన్స్ లో 74 మంది నిమ్రా ఫార్మసీ విద్యార్థుల ఎంపిక




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 07 (వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో మంగళవారం ప్రముఖ ఔషధ తయారీ సంస్థ హెట్టరో ల్యాబ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో క్యాంపస్ సెలక్షన్లు నిర్వహించారు. సంస్థ హెచ్ ఆర్ మేనేజర్ సమీర్ కుమార్ బీ ఫార్మసీ , ఎం ఫార్మసీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వివిధ దశలలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కళాశాల నుండి 126 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. వారిలో 74 మంది విద్యార్థులను హెటరో సంస్థ సెలెక్ట్ చేసినట్లు సంస్థ హెచ్ ఆర్ మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధన్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ కృష్ణ, ప్లేస్మెంట్ సెల్ ఇంచార్జ్ కోలా విజయ రాజరాజేశ్వరి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# చంద్రగిరిలో పోలీసుల చలాన్ల జాతర

## అసభ్య పదజాలం - అధికార గర్వం

## సామాన్యుడి పై 'బాదుడు'... లి రాజకీయ నేతలకు 'రాయితీ'..?






**చంద్రగిరి :ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చంద్రగిరి మరియు పరిసర ప్రాంతాల్లో పోలీసుల తీరు ఇప్పుడు సామాన్య ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కేవలం వాహనాల తనిఖీ పేరుతో ఆపడమే కాకుండా, ప్రజల ఆర్థిక పరిస్థితిని ఏమాత్రం పట్టించుకోకుండా వేల రూపాయల చలాన్లతో వేధిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పట్టణంలో పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ కంటే చలాన్ల వసూళ్లపైనే ఎక్కువ మక్కువ చూపుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా సామాన్య మధ్యతరగతి ప్రజలను లక్ష్యంగా చేసుకుని పోలీసులు విధిస్తున్న జరిమానాలు ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.షాపుల ముందు వాహనాలు నిలిపితే చాలు, కనీసం 'నో పార్కింగ్' బోర్డులు కూడా లేకుండానే పోలీసులు ఫోటోలు తీసి ఫైన్లు బాదుతున్నారు. నిబంధనల పట్ల అవగాహన కల్పించాల్సిన వారే, ఆదాయ వనరుగా సామాన్యులను వాడుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్పీ గారి ఆదేశాలంటూ కింది స్థాయి సిబ్బంది రెచ్చిపోతున్నారు. విచిత్రమేమిటంటే, ఇక్కడ ఎస్సైల కంటే కానిస్టేబుళ్ల హవాయే ఎక్కువగా నడుస్తోందని, వారి ప్రవర్తన మితిమీరిపోతోందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. వాహనాలు ఆపి తనిఖీ చేసే క్రమంలో, సామాన్య ప్రజలను ఉద్దేశించి పోలీసులు వాడిన భాష సభ్య సమాజం తలదించుకునేలా ఉందని స్థానికులు మండిపడుతున్నారు. “ఏరా.. దెంగేయ్” అంటూ అత్యంత అసభ్యకరంగా, నోటికొచ్చినట్లు బూతులు తిడుతూ పోలీసు వ్యవస్థకే మచ్చ తెస్తున్నారని బాధితులు వాపోతున్నారు.రక్షణ కల్పించాల్సిన పోలీసులే భక్షకులుగా మారి, అధికార గర్వంతో సామాన్యుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. రాజకీయ పలుకుబడి ఉన్నవారు లేదా రికమెండేషన్లు ఉన్న వ్యక్తులు హెల్మెట్ లేకపోయినా, ట్రిపుల్ రైడింగ్ చేసినా చిరునవ్వుతో వదిలేస్తున్న పోలీసులు.. ఏ ఆధారం లేని సామాన్యుడు కనిపిస్తే చాలు పులిలా విరుచుకుపడుతున్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ వంటి అన్ని రకాల పత్రాలను చూపిస్తున్నప్పటికీ, ఏదో ఒక కుంటి సాకు వెతికి మరీ ఫైన్లు వేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. “నిబంధనలు పాటించినా మమ్మల్ని వదలడం లేదు, ఏదో ఒక కారణం చెప్పి చలాన్ రాయడమే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారు” అని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు నేరుగా వాహనాలను ఆపడమే కాకుండా, ఖరీదైన స్మార్ట్‌ఫోన్లను ఉపయోగించి దూరంగా ఉండి జూమ్ చేస్తూ నంబర్ ప్లేట్లను ఫోటోలు తీస్తున్నారు. వాహనదారుడికి కనీసం సమాచారం కూడా లేకుండానే ఆన్‌లైన్‌లో భారీ మొత్తంలో చలాన్లు నమోదవుతున్నాయి. దీనివల్ల సామాన్యులు తమకు చలాన్ పడిందనే విషయం కూడా తెలియక, చివరకు పెనాల్టీలతో కూడిన భారీ మొత్తాన్ని చెల్లించాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, విధి నిర్వహణ పేరుతో అరాచకంగా ప్రవర్తిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, పోలీసు వ్యవస్థలో మర్యాదపూర్వకమైన ప్రవర్తన ఉండేలా చూడాలని చంద్రగిరి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం

● రాజధాని అమరావతిని అత్యాధునిక నగరంగా తీర్చిదిద్దే సత్తా చంద్రబాబుకే ఉంది కేశినేని వెంకట్ ●చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో "అమరావతి పవిత్ర జల హారతి" మహోత్సవం ● ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ తనయుడు కేశినేని వెంకట్





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సమర్థ నాయకుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని టిడిపి యువ నాయకులు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని ) కుమారుడు కేశినేని వెంకట్ అన్నారు. నవ్యాంధ్ర రాజధాని అమరావతి సమున్నత అభివృద్ధిని కాంక్షిస్తూ, నవ్యాంధ్రప్రదేశ్ చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో "అమరావతి పవిత్ర జల హారతి" మహోత్సవంలి విజయవాడ దుర్గా ఘాట్ లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేశినేని వెంకట్ పవిత్ర కృష్ణానదికి జల హారతి ఇచ్చారు. ముందుగా చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం సభ్యులు రాష్ట్ర రాజదాని అమరావతి నిర్మాణానికి ఎలాంటి ఆటంకం కలగకుండా సాగాలని సంకల్పిస్తూ రామానుజాచార్యుల విగ్రహం వద్ద తిరుప్పావై పారాయణం చేశారు. అనంతరం కేశినేని వెంకట్ రామానుజాచార్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించి జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే కేశినేని వెంకట్, చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం సభ్యులతో కలిసి రాష్ట్ర రాజదాని అమరావతి కి చట్టబద్ధత కల్పించినందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వంతో పాటు ఎంపీ కేశినేని శివనాథ్ కు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్ల కార్డులు ప్రదర్శించి తమ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేశినేని వెంకట్ మాట్లాడుతూ.... ఆంధ్ర రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతి చట్టబద్ధత పొందటం రాష్ట్ర ప్రజలందరికీ ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. పార్లమెంటులో అమరావతి చట్టబద్ధత బిల్లుకు అన్ని ప్రముఖ పార్టీల సహకారం లభించడం రానున్న కాలంలో అమరావతి అభివృద్ధికి సంకేతం అన్నారు. అమరావతి రానున్న కాలంలో ప్రపంచంలోనే మేటి నగరం గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రూపుదిద్దు కుంటుందని తెలిపారు. అమరావతి అభివృద్ధిలో భాగంగా విజయవాడ నగరాన్ని సైతం గ్రేటర్ విజయవాడ గా చేయాలని ఈ సందర్భంగా కేశినేని వెంకట్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు విజ్ఞప్తి చేస్తూ మాట్లాడారు. నవ్యాంధ్రప్రదేశ్ చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, మధురాంతకం శ్రీనివాసరావు మాట్లాడుతూ... అమరావతి శాశ్వత రాజధానిగా రూపు దిద్దుకుంటున్న శుభ సమయంలో తాము సైతం అమరావతి రాజధాని నిర్మాణం ఎటువంటి నిర్విఘ్నం లేకుండా సక్రమంగా జరగాలని పూజలు చేస్తున్నామన్నారు. ఆ క్రమంలోనే జలహారతి కార్యక్రమాన్ని ఇంద్రకీలాద్రి దుర్గమ్మ సన్నిధిలోని పవిత్ర కృష్ణానది తీరంలో దుర్గా ఘాట్ నందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చాత్తాద శ్రీ వైష్ణవులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాజకీయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహం అందిస్తే, విజయవాడ వంటి నగరంలో డివిజన్ అధ్యక్షులుగా, పశ్చిమ నియోజకవర్గంలో ఓ విభాగానికి అధ్యక్షులుగా తమ కులస్తులను నియమించి రాజకీయంగా చేయూత అందిస్తున్న నాయకులు ఎంపీ కేశినేని చిన్ని అంటూ ధన్యవాదాలు తెలిపారు. అమరావతి రాజధాని బిల్లు సమయంలో ఎంపీగా కేశినేని చిన్ని ఉండటం, బిల్లుకు మద్దతు తెలుపటం తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. విజయవాడ గ్రేటర్ గా కూడా ఎంపీ కేశినేని చిన్ని నేత్రత్వంలోనే జరగాలని తామంతా కోరుకున్నట్లు వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైష్ణవ గురువర్యులు తిన్నలూరి ప్రసాద్, సూరేపల్లి రాము, పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు మహిళలు, వివిధ విభాగాలకు బాధ్యులు పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ను కలిసిన బార్ అసోసియేషన్ నాయకులు

**బార్ అసోసియేషన్ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చిన ఎంపీ చిన్ని**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ బార్ అసోసియేషన్ నాయకులు విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని)ని గురునానక్ కాలనీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులుగా అత్యధిక మెజారిటీతో ఎన్నికైన సీనియర్ న్యాయవాది చలసాని అజయ్ కుమార్ నేతృత్వంలో విజయవాడ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులు వి లక్ష్మీనారాయణ, వీ కిరణ్ కుమార్, గవర్నింగ్ బాడీ సభ్యులు పలువురు ఎంపీ ని కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని ఇటీవల జరిగిన ఎన్నికలలో స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు గా అత్యధిక మెజారిటీతో గెలిచిన చలసాని అజయ్ కుమార్ తో పాటుగా విజయవాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. విజయవాడ బార్ అసోసియేషన్ తరపున ఎంపీ కేశినేని చిన్ని ను అసోసియేషన్ ప్రతినిధులు సత్కరించారు. విజయవాడ బార్ అసోసియేషన్ సమస్యలను ఎంపీ కేశినేని చిన్నికి అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులు వివరించారు. బార్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, త్వరలోనే ఎంపీ ఫండ్స్ నుంచి నిధులను విడుదల చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. న్యాయవాదులు తెలిపిన కొన్ని సమస్యలు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండటంతో ఆయా సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంపీ కేశినేని శివనాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యెర్నేని వేదవ్యాస్, పిళ్ళ శ్రీనివాసరావు, బి. లెనిన్, ముప్పి శ్రీకాంత్, జి రమా తేజ, కె . ఇందిరా, ఇ. ఉషాజ్యోతి, వి. పద్మజ, చాట్ల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## గ్రామీణ వైద్యుల సేవలు అనన్య సామాన్యం



**మచిలీపట్నం ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గ్రామీణ వైద్యుల సేవలు అనన్యసామాన్యమని, డీఎంహెచ్వో డాక్టర్ యుగంధర్ అన్నారు. మంగళవారం గ్రామీణ వైద్యులు , రాష్ట్ర గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రిజిస్టర్ ప్యానెల్ నాయకులు అధ్యక్షులు అయిన డాక్టర్ బి.ఆర్ ఆంజనేయులు కార్యదర్శి నందగోపాల్ జాయింట్ సెక్రటరీ బి ఆర్ ఆర్ సందీప్ కుమార్, కోశాధికారి. డేవిడ్ రాజు కృష్ణా జిల్లా కోశాధికారి తటవర్తి వాసుదేవ మూర్తి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నాయకులు దుర్గా రావు, బి అర్జున్ రావు,జవహర్ పీటర్ తదితరులు స్థానిక డిఎంహెచ్వో కార్యాలయంలో యుగంధర్ ను కలిసి గ్రామీణ వైద్యుల సాధక బాధకాలు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో గ్రామీణ వైద్యులు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా యుగంధర్ కొనియాడారు. ఇదే స్ఫూర్తితో, రాష్ట్ర ప్రభుత్వ డాక్టర్లకు నర్సింగ్ సిబ్బందికి సహకరించాలని కోరారు. అలాగే గ్రామీణ వైద్యులు తమ పరిధిలో వైద్య సేవలు అందించాలని నగరంలో ఇంకా కొంతమంది తమ పరిధి దాటి చేసే వైద్యానికి, యూనియన్ నాయకులు సంపూర్ణ బాధ్యత తీసుకోవాలని గ్రామీణ వైద్యుల సమావేశానికి ఆహ్వానిస్తే తాను తప్పక హాజరవుతానని డిఎంహెచ్వో అన్నారు. గ్రామాల పరిధిలో ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలు గ్రామీణ వైద్యులు చేపట్టాలని, సంబంధిత జిల్లాల్లో మండల పంచాయతీ విభాగాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసే కార్యక్రమాలకు డివిజన్ వారీగా గ్రామీణ వైద్యులు తమ తమ ఐడి కార్డ్స్ అసోసియేషన్ల అప్డేట్ రెన్యువల్స్ పూర్తిచేసుకుని వారి వద్దే ఉంచుకొని సంబంధిత అధికారులు వచ్చినప్పుడు అందజేయవలసిందిగా తెలియజేశారు. ప్రతి మూడు నెలలకు యూనియన్ యొక్క సర్వసభ్య సమావేశాలు ఏర్పాటు చేసుకొని సభ్యులు తప్పనిసరిగా అసోసియేషన్ నిబంధనలు పాటించి ప్రథమ చికిత్స నిబంధనలకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల నాయకులు హాజరై డిఎంహెచ్వో ఆదేశాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

## నియోజకవర్గ అభివృద్ధికి రూ. 386 కోట్ల బడ్జెట్ కేటాయింపు

● ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ● సూరంపల్లిలో 'ప్రజా దర్బార్' నిర్వహించి, ప్రజల నుండి స్వయంగా అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే







**గన్నవరం, ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. సోమవారం గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత సూరంపల్లి గ్రామంలో రూ. 21 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన శ్రీ గాంధీ మహర్షి ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు సులభంగా అందించడం ద్వారా సహకార రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కేంద్రం రైతులకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో పాల్గొని, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ 2026–27పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 'బడ్జెట్ అవుట్‌రీచ్' కార్యక్రమంలో మాట్లాడుతూ, గన్నవరం నియోజకవర్గానికి ఈ ఆర్థిక సంవత్సరానికి మొత్తం రూ. 386 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు వెల్లడించారు. ఇందులో పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధికి రూ. 82 కోట్లు, మహిళా మరియు శిశు సంక్షేమానికి రూ. 38 కోట్లు, విద్యారంగానికి రూ. 20 కోట్లు, పశుసంవర్ధక మరియు ఉద్యానవన శాఖలకు చెరో రూ. 9 కోట్లు కేటాయించామని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో 'స్వర్ణాంధ్ర ఏ 2047' లక్ష్యంగా 15% వృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కృష్ణా జిల్లా ఆర్థిక వ్యవస్థలో గన్నవరం నియోజకవర్గం 19% వాటాను కలిగి ఉండటం గర్వకారణమని, వాణిజ్య సేవలు మరియు పశుసంవర్ధక రంగాల్లో నియోజకవర్గం ముందంజలో ఉందని తెలిపారు. 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేస్తూనే, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలకు భారీగా నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి షేక్ షాహిద్ బాబు, గన్నవరం మండల ఎంపీడీవో స్వర్ణలత, గన్నవరం మండల తాసిల్దార్ కె వి శివయ్య, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, సూరంపల్లి గ్రామ పిఏసిఎస్ అధ్యక్షులు గొట్టిపూళ్ళ వీరబాబు, సూరంపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు పామర్తి సాంబశివరావు, మాజీ సర్పంచులు దేవరపల్లి కోటేశ్వరరావు, ఈలప్రోలు వాసు, ఎంపీటీసీ బాణావతు నీలిమ టిడిపి నాయకులు దొంతు చిన్న, రామినీడు బసవపూర్ణయ్య, తోట శ్రీనివాసరావు, మేడేపల్లి రమ, తులిమెల్లి ఝాన్సీ, జాస్తి శ్రీధర్, బండి భాస్కర్, ముద్రబోయిన శ్రీనివాసరావు, బోడపాటి రవికుమార్, మోదుగమూడి సత్యనారాయణ, అన్నే హరికృష్ణ, గొడ్డల్ల చిన్న రామారావు, చల్లగాలి సునీల్, చల్లగుల్ల సందీప్, నల్లూరు వెంకటరత్నం, కొసరాజు సాయిరాం, జొన్నలగడ్డ సుధాకర్, మల్లారెడ్డి కిషోర్, మొవ్వా వేణుగోపాల్, కొమ్మా రెడ్డి రాజేష్, కొల్లూరు చంద్రకాంత్, అట్లూరి శ్రీనివాసరావు, నందేటి తిరుపతయ్య, చిమట రవి వర్మ, పల్లి కార్తీక్, శ్రీనివాస రావు, రాంబాబు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.

## విద్వేషాలు రెచ్చగొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

● కొండపల్లి స్మశాన వాటిక పై ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు తగదు ● కొండపల్లి 5వ వార్డు కౌన్సిలర్ దయ సాగర్ ● ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన ఆలిండియా బిషప్ అసోసియేషన్, పాస్టర్స్ ఫెలోషిప్




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 07(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లిలో అనాది నుండి అన్నదమ్ముల వలె మెలుగుతున్న వారి మధ్య ఉద్దేశపూర్వకంగా కొండపల్లి ప్రజల మధ్య మత విద్వేషాలు రచ్చ గొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కొండపల్లి 5వ వార్డు కౌన్సిలర్ దయ సాగర్.కొండపల్లి స్మశాన వాటిక పై వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసిస్తూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం బి కాలనీ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అన్ని కులాల, మతాల, వర్గాల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దయాసాగర్ మీడియాతో మాట్లాడుతూ కొండపల్లిలో అన్ని వర్గాలకు చెందిన స్మశాన వాటిక అన్ని వర్ణాలకు చెందినదిగా లిఖిత పూర్వక ఆధారాలు ఉన్నాయని అన్నారు. దీనిపై కావాలని రాద్ధాంతం చేస్తున్నారని, అందులో భాగంగా కొండపల్లి ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎంతో చరిత్ర కలిగిన కొండపల్లి ప్రజల మధ్య ఇలాంటి వ్యాఖ్యలు వైరస్ లా వ్యాపించే ప్రమాదం ఉందని దీనిపై వెంటనే అధికారులు స్పందించాలని కోరారు. కేవలం కొన్ని వర్గాలను టార్గెట్ చేసి వ్యాఖ్యలు చేయడం తగదని హెచ్చరించారు. పబ్బతి వారి చెరువులో 15 ఎకరాలు ఉండగా అక్రమాలకు గురయ్యాయని వాటిపై ప్రశ్నించాలని సూచించారు. ఒక వర్గం రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా బిషప్ అసోసియేషన్, పాస్టర్స్ ఫెలోషిప్, శరభయ్య, ప్రసన్న బోస్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మీడియాపై దాడి అత్యంత హేయమైన చర్య-జంపాల సీతారామయ్య



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 07(వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రజాస్వామ్య లో నాలుగో స్తంభం లో ఉన్న మీడియాపై వైసీపీ నాయకుల దాడి అత్యంత హేయమైన చర్య అని అన్నారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. మంగళవారం హైదరాబాదులోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం పై వైసీపీ నాయకుల దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు మచ్చా అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ, నిష్పక్షపాతంగా జర్నలిజం దాడి చేసి భయభ్రాంతులకు గురి చేయటం దుర్మార్గమన్నారు. దీనిని అందరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. విమర్శలను తట్టుకోలేని వైకాపా నాయకులు దాడులకు దిగటం వారి సంస్కారానికి నిదర్శనం అన్నారు. గతంలోనూ మీడియాపై ఆంక్షలు విధించి ఇప్పుడు దాడులకు దిగటం వైసీపీ నాయకులకు తగదని హెచ్చరించారు.

## రానున్న వేసవిలో మచిలీపట్నం ప్రజలకు ఎలాంటి నీటి కొరత ఉండదు- తెలుగుదేశం నాయకులు.



**మచిలీపట్నం ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మంగళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు రానున్న వేసవి కాలంలో మచిలీపట్నం నియోజకవర్గ ప్రజలకు నీటి సమస్యలు లేకుండా ఉండేందుకు వాటర్ స్టోరేజ్ ట్యాంకులను పరిశీలించారు. ఈ సందర్భంగా తలకటూరు వాటర్ స్టోరేజ్ ట్యాంక్, మచిలీపట్నం పంపుల చెరువు వాటర్ స్టోరేజ్ ప్రాంతాలను సందర్శించి, సంబంధిత అధికారులతో మాట్లాడి తగు సూచనలు చేశారు. మీడియాతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం, మాజీ కార్పొరేటర్లు దింటకుర్తి సుధాకర్, మరకాని సమతా కీర్తి, దేవరపల్లి అనిత, టౌన్ పార్టీ అధ్యక్షుడు లోగిశెట్టి స్వామి, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షుడు ఇలియాస్ పాషా, నాయకులు క్లస్టర్ ఇంచార్జి పిప్పళ్ళ వెంకన్న మాట్లాడుతూ–గతంలో వేసవి కాలం వస్తే ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో మోటార్లు అద్దెకు తెచ్చుకోవడం, కరెంట్ సమస్యల వల్ల జనరేటర్లు వినియోగించడం వంటి పరిస్థితుల్లో సంవత్సరానికి 30 నుండి 40 లక్షల వరకు ఖర్చు చేసినా కూడా ప్రజలకు సరైన నీటి సరఫరా జరగలేదని విమర్శించారు. మంత్రి కొల్లు రవీంద్ర 2014--2019 కాలంలోనే దూరదృష్టితో తలకటూరు మంచినీటి స్టోరేజ్ ట్యాంక్ అభివృద్ధికి చర్యలు చేపట్టారని తెలిపారు. రామరాజుపాలెం కాలువ నుంచి నేరుగా నీటిని స్టోర్ చేసుకునే విధంగా దాదాపు 300 హెచ్‌పీ సామర్థ్యం గల మోటార్లు ఏర్పాటు చేసి, ప్రత్యేక షెడ్ నిర్మించి నీటి నిల్వ వ్యవస్థను బలోపేతం చేసినట్లు చెప్పారు. అదేవిధంగా 2024లో తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే స్టోరేజ్ ట్యాంక్ పరిస్థితిని పరిశీలించి లోపాలను గుర్తించి, వెంటనే 150 హెచ్‌పీ సామర్థ్యం గల కొత్త మోటార్లను ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, మచిలీపట్నం పరిషత్ పరిధిలోని ప్రతి ప్రాంతానికి మంచినీరు అందించాలనే లక్ష్యంతో చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం తలకటూరు వాటర్ స్టోరేజ్ ట్యాంక్‌లో ఉన్న నీరు దాదాపు 45 రోజుల పాటు సరిపడే స్థాయిలో నిల్వ ఉందని, మే జూన్ నెలల వరకు కూడా నీటి కొరత లేకుండా సరఫరా చేయగలమని తెలిపారు. కాబట్టి ఈ వేసవిలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తలకటూరు నుండి మచిలీపట్నం వరకు ఉన్న పైప్‌లైన్‌లో లీకేజీలు ఉన్నాయని గుర్తించి, మంత్రి కొల్లు రవీంద్ర చొరవతో సుమారు 25 కోట్ల రూపాయల వ్యయంతో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్తులో నీటి కొరత సమస్య పూర్తిగా నివారించబడుతుందని చెప్పారు. వైసీపీ హయాంలో వేసవి కాలంలో ఒక్క మోటర్ కూడా సక్రమంగా మరమ్మతు చేయని పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ఏర్పాటు చేసిన అన్ని మోటార్లు తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టినవేనని, గత ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోలేదని ఆరోపించారు. అదే విధంగా మచిలీపట్నంలో ప్రస్తుతం రోజు విడిచి రోజు అందుతున్న నీటి సరఫరాను రోజువారీగా అందించేలా మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జిలు ఊకంటి రాంబాబు, తలారి రాంబాబు, కట్ట అంజి బాబు, కిలాని అచ్చంనాయుడు, నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ కొండలమ్మ ఆలయాభివద్ధిపై ఎమ్మెల్యే రాము ఆరా...



**గుడ్లవల్లేరు:ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ ఆలయాభివద్ధిపై ఆరా తీశారు. ఆయన్ను మంగళవారం ఆ దేవస్థాన చైర్మన్ ఈడే మోహన్, ఈఓ ఆకుల కొండలరావు కలిసి దేవస్థానంలో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు. సిజిఎఫ్ నిధుల నుండి కాలక్షేప మండపం నిర్మాణం, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ వారు భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణం ఇతర పనులు గురించి వివరించారు. అదే విధంగా దేవస్థానానికి బకాయిదారుల వివరములను తెలియపరచి వారిపై తీసుకున్న చర్యలు గురించి వివరించారు.

## పేదలకు సత్వరమే సీఎంఆర్‌ఎఫ్ ఆర్థికసాయం

**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**

**సీఎంఆర్ఎఫ్ నుంచి 109 మందికి రూ.1.09 కోట్లు మంజూరు.**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 07(వార్తా ప్రభ ప్రతినిధి):** సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మంగళవారం చెక్కులు, ఎల్.ఓ.సీల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని 83 మందికి రూ.53.19 లక్షల రీ ఎంబర్స్ మెంట్ చెక్కులు, 25 మందికి రూ.56.01 లక్షలు ఎల్.ఓ.సిల రూపంలో ఆర్థికసాయం తాజాగా మంజూరైంది. మొత్తం 109 మందికి రూ.1.09 కోట్లు మంజూరయ్యాయికొండపల్లి మున్సిపల్ కార్యాలయంలో (ఎల్.ఓ.సి)లను, చెక్కులను సీఎం చంద్రబాబు నాయుడు సందేశ పత్రాలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నుంచి సత్వరం ఆర్థికసాయం అందుతుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తప్పదు మరి!!



మెరవాలంటే వజ్రంలా
ఒత్తిడినే ఓడించాలి
మారాలంటే పుత్తడిలా
నిప్పుల కొలిమిలో కాలాలి
కావాలంటే ముత్యంలా
పిల్లల నోట సత్యంలా
సదా శ్రమించాలి చీమలా
తీపి పంచు తేనెటీగలా
వెలగాలంటే దీపంలా
కరగాలంటే క్రొవ్వొత్తిలా
త్యాగగుణమే విరియాలి
మంచితనమే కురియాలి
అవ్వాలంటే జాబిలిలా
మిలమిల మెరిసే తారకలా
రైతన్నలా కష్టించాలి
భగీరథునిలా ఉండాలి

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు
, ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# ఎడిటోరియల్

## అమరావతి రాజధానికి గెజిట్...2029లో వైసీపీ గెలిస్తే ?

అమరావతి చట్టబద్ధత వచ్చేసింది రాష్ట్రపతి ఆమోదముద్రతో రాజ పత్రం జారీ చేశారు. ఇది నిజంగా అమరావతికి ఒక చట్టబద్ధమైన రక్షణ. ఈ విధంగా అమరావతి ఒక రికార్డుని సాధించింది. చిత్రమేంటి అంటే ఏ రాష్ట్రానికీ దాని రాజధానికీ ఈ రకమైన చట్ట బద్ధత అన్నది ఇంతవరకూ లేదు. దేశంలో అన్ని రాష్ట్రాలకూ రాజధానులు ఉన్నాయి కానీ చట్టబద్ధత లేదు, కానీ ఒకే ఒక్క రాజధాని అమరావతికి మాత్రం ఆ కీర్తి తన కిరీటంలో చేరింది. దాంతో అమరావతి వెరీ స్పెషల్ అయింది. ఈ స్పెషాలిటీ ఇక్కడితో ఆగుతుందా ఇంకా ఏమైనా రాజకీయ తమాషాలు ఉన్నాయా అన్నదే మేధావులతో పాటు అందరిలో చర్చగా ఉందిఇదిలా ఉంటే భారత రాజ్యాంగం రాష్ట్రాలకు రాష్ట్ర రాజధాని అనే పదాన్ని స్పష్టంగా పేర్కొనలేదు. దీని వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజధాని ఎక్కడ ఉంచాలనే విషయంలో ఒక చట్టపరమైన రాజ్యాంగ నిశ్శబ్దం ఇక్కడ నెలకొని ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజధానుల ఎంపిక బాధ్యత అన్నది రాష్ట్ర ప్రభుత్వాలే చూసుకుంటూ వస్తున్నాయి. ఆ విధంగా శాసన అధికారం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనా స్థలాన్ని గుర్తించడం ద్వారా తమ రాజధానులను నిర్వచిస్తాయి. ఇక ఏపీ విషయం మాత్రం కొంత ప్రత్యేకంగా ఉంది 2014లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ని రెండుగా విభజించినపుడు హైదరాబాద్ పదేళ్ళ పాటు ఏపీకి ఉమ్మడి రాజధానిగా ప్రకటించారు ఆ గడువు 2024 జూన్ 2తో ముగిసింది. దాంతో పార్లమెంట్ లో విభజన చట్టానికి సవరణ చేసి ఉమ్మడి రాజధాని హైదరాబాద్ అన్న స్థానంలో అమరావతి అని చేర్చారు. ఆ మీదట పార్లమెంట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రపతి సంతకంతో గెజిట్ నోటిఫికేషన్ విడుదల అయింది. అయితే రాజ్యాంగంలో రాష్ట్ర రాజధాని ప్రస్తావన లేనందున దానిని ఏర్పాటు చేయడానికి లేదా మార్చడానికి ప్రత్యేక చట్టం అవసరం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాదిస్తున్నారు. పైగా అసెంబ్లీ ద్వారానే ఈ మార్పులు చేర్పులు సాధ్యమని ఆయన అంటున్నారు. అమరావతి ఏపీకి రాజధాని అని కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది. అదే తీర్మానం రేపు మరో ప్రభుత్వం కూడా చేసి రాజధాని విషయంలో మార్పులు చేయలేరా అని ఆయన ప్రశ్నిస్తున్నారు. రాజ్యాంగం ప్రకారం చట్ట ప్రకారం ఆయన చెప్పినది కరెక్ట్ అనే అంటున్నారు. ఇక మరో విషయం ఉంది. రాజధానులు ఎంపిక రాష్ట్రాల పరిధిలో ఉంది. దాంతో కేంద్రం సైతం రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం ప్రకాం పార్లమెంట్ లో మార్పులు చేస్తుందా అంటే దానికి కూడా అవకాశాలు ఉండొచ్చు అని అంటున్నారు నిపుణులు రాజధానులు వాటి చట్టబద్ధత అన్నది కాసేపు పక్కన పెడితే రాజకీయాలు వ్యూహాలే ఈ విషయాలలో కీలక పాత్ర పోషిస్తున్నాయని కూడా అంతా అంటున్నారు. ఈ రోజున కేంద్రంలో ఉన్న ప్రభుత్వానికి ఏపీ నుంచి టీడీపీ ఎంపీల మద్దతు అవసరం ఉంది. దాంతో టీడీపీ కోరుకున్నది నెరవేరుతోంది. మరి 2029 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చి ఆ పార్టీ ఎంపీలు హెచ్చు సంఖ్యలో గెలిచి కేంద్రంలో ప్రభుత్వానికి మద్దతుకు బలంగా నిలబడితే అపుడు పరిస్థితి ఏమిటి అన్న చర్చ కూడా ముందుకు వస్తోంది. అపుడు గెజిట్ నోటిఫికేషన్ సంగతి ఏమిటి అన్నది కూడా అంతా ఆలోచిస్తున్నారు. రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా ఉన్న వేళ రేపటి రోజున కేంద్ర ప్రభుత్వ ఏర్పాటుకు జగన్ ఎంపీలు కీలకమైతే అమరావతి గెజెట్ లో మార్పులు చేర్పులు చేస్తారా అది సాధ్యమేనా అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. అయితే దీనికి ఎంత వరకూ అవకాశాలు ఉన్నాయంటే ఉన్నాయని చెప్పాల్సి ఉంటుంది. అది ఒకటి రాజ్యాంగ ప్రకారంగా ముందే చెప్పుకున్నట్లు అసెంబ్లీ తీర్మానం ఇస్తే దానికి పార్లమెంట్ ఆమోదించి చట్ట సవరణ చేసి గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం. రెండు రాజకీయ అవసరాలు ఇందులో కీలక పాత్ర పోషిస్తాయి. అందువల్ల రేపటి రోజున ఈ గెజిట్ లో మార్పులు అంటే ఏమైనా జరగవచ్చా అంటే ఆస్కారం లేదని ఎవరూ కొట్టి పారేయడం లేదు, రాజకీయ విశ్లేషకులు అయినా రాజ్యాంగ నిపుణులు అయినా ఏమైనా జరగవచ్చు అని అంటున్నారు. నైతికత ముఖ్యం : ఇక నైతికత ఒకటి ఉంటుంది. అంతే కాదు ప్రజా కోణం కూడా ఉంటుంది. ఎంతసేపూ రాజ్యాంగం రాజకీయం మాత్రమే ఏ నిర్ణయం అయినా మార్పులు చేర్పులూ చేయలేవు, నైతికంగా ఏ మేరకు సబబు అన్నది కూడా చూస్తారు. అంతే కాదు ప్రజా కోణం కూడా ఆలోచిస్తారు. ఆ విధంగా చూస్తే గెజిట్ నోటిఫికేషన్ చట్టబద్ధత రక్షణ వంటి వాటి కంటే ఇవే అత్యంత ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పక తప్పదు. ఆ విధంగా ఆలోచిస్తే తరచూ ప్రభుత్వాలు మారినపుడల్లా రాజధానుల మార్పు అన్నది చేయడం నైతికత అనిపించుకోదు, ఈ సూత్రం కట్టి పడేస్తుంది. అంతే కాదు ప్రజలు కూడా దీని మీద విసిగిపోతారు, ఆగ్రహోదగ్రులు అవుతారు. పైగా ప్రజలకు రాజధాని అన్నది ఒక సెంటిమెంట్. ఆల్ రెడీ అది అమరావతి రూపంలో ఉంటే దానిని మళ్ళీ తీసేందుకు మార్చేందుకు అయితే ప్రజలు అయితే ఒప్పుకోరు, ఆ విధంగా ప్రజా కోణం నుంచి ఆలోచించినపుడు బలంగా వారి మనోభావాలే ఎమోషన్ గా మారి అడ్డుకట్ట వేస్తాయని అంటున్నారు. మొత్తంగా విశ్లేషించినపుడు ఈ చట్టబద్ధత అన్నది జనంలో ఎమోషన్ గా మారి చివరికి అదే అమరావతికి అసలైన రక్షణ కవచంగా ఉంటుందని అంటున్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు.



**మచిలీపట్నం ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం చిలకల పూడి సి. డబ్ల్యూ. సి గూడౌన్స్ దగ్గర వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నందు మొదటి మంగళవారం సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, అలంకరణలు, పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ భక్తబృందం చే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం జరిపించారు. మధ్యాహ్నం 12 గంటలకు వెంట్రప్రగడ షణ్ముఖ ప్రసాద్ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకు మరెన్ని చలివేంద్రాలు అవసరం...జి.కోటేశ్వరరావు







**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎండ తీవ్రతల దృష్ట్యా బాటసారుల దాహార్తి తీర్చేందుకు ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థల మరెన్ని చలివేంద్రాలు ఏర్పాటుకు చేయాలని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఆకాక్షించారు. మంగళవారం బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో స్థానిక సిపిఐ 36వ డివిజన్ ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శి నక్క వీరభద్రరావు తల్లిదండ్రులు నక్క రాములు, కోటేశ్వరమ్మల స్మారకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎండలు, వడగాల్పులు మరింత తీవ్రముగా ఉంటాయని వాతావరణ శాఖ వారు హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో నగరంలో ప్రజలు మరింత అప్రమత్తంగా వ్యవహరించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రజలు స్వచ్ఛంద సేవా సంస్థలు బాటసారుల దాహార్తి తీర్చేందుకు మరెన్ని చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు, ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఇందులో భాగంగానే సిపిఐ నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, రాజ్యలక్ష్మి దంపతులు వారి తల్లిదండ్రుల పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గత 16 సంవత్సరాలుగా ప్రతి వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేస్తూ అందరి మన్నలను పొందుతున్నారని. అదే స్ఫూర్తి నీ కొనసాగిస్తూ 17 వ సంవత్సరం కూడా చలివేంద్ర ఏర్పాటు చేయడం అభినందనీయం అని తెలిపారు. తల్లి తల్లిదండ్రులకు పిడికెడు అన్నం పెట్టడానికి వెనుకడుగు వేస్తు వృద్ధాశ్రమాలకు పరిమితం చేస్తున్న నేటి సమాజంలో నక్క దంపతులు వారి ట్రస్టు ద్వారా చదువుకొనే పిల్లలకు స్కాలర్షిప్ లు, అందించడం అలాగే అనేక సందర్భాలలో పేదవారికి, వృద్ధులకు అనేక అన్న, వస్త్ర దానాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారు అని ఆయన అన్నారు. నక్క వీరభద్రరావు స్ఫూర్తితో మరింత మంది సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో తొలుత పేదలకు అల్పాహార పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ అప్పురుబోతు రాము, ఏఐటీయూసీ నగర అధ్యక్షకార్యదర్శులు కె.ఆర్.ఆంజనేయులు, మూలీ సాంబశివరావు, నగర కార్యవర్గ సభ్యులు తునం వీరయ్య, కొడాలి ఆనందరావు, ప్రముఖ న్యాయవాదులు అన్న రావు, గోరిపర్తి శ్రీనివాసరావు, టి. ఆంజనేయులు, డివిజన్ సహాయ కార్యదర్శి గుర్రం జమలయ్య, స్థానిక నాయకులు జై భాస్కరరావు, ఇ.దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత ప్రమాణాలతో దగ్గరవుతున్న ఇగ్నో దూరవిద్య

### ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ మధుమూర్తి









**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం 39వ స్నాతకోత్సవం విజయవాడ ప్రాంతీయ కేంద్రం పరిధిలో స్థానిక కొత్తపేటలోగల కె బి యన్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ కె. మధుమూర్తి స్నాతకోపన్యాసం చేస్తూ అత్యంత ఉన్నత ప్రమాణాలతో గత 40 సంవత్సరాల నుండి దేశవ్యాప్తంగా ఉన్నత విద్యనూ అన్నీ వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంచుతూ జాతీయ స్థూల నమోదు నిష్పత్తినీ పెంపొందించేందుకు కృషి చేస్తూ "మీ ఇంటి వద్దకే విద్య" అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అనతరం 70 మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా డిగ్రీలను ప్రధానం చేసారు. రీజినల్ డైరెక్టర్ డాక్టర్ కె. సుమలత నివేదికను సమర్పిస్తూ దేశవ్యాప్తంగా 3 లక్షల మందికి పైగా డిగ్రీలను ఈ స్నాతకోత్సవంలో అందుకోనున్నారని, అలాగే విజయవాడ ప్రాంతీయ కేంద్రం పరిధిలో 1626 మంది విద్యార్థులు డిగ్రీలు తీసుకునేందుకు అర్హత సాధించారన్నారు. ప్రాంతీయ కేంద్రం పరిదిలో పలు నూతన కోర్సులతో పాటు నూతనంగా ఏర్పాటైన జిల్లాల్లో నూతన అధ్యయన కేంద్రాలను రానున్న విద్యా సంవత్సరం నుండి ప్రారంభించ నున్నట్లు తెలిపారు. అలాగే జూలై నుండి ఇగ్నో విజయవాడ ప్రాంతీయ కేంద్రం రాజధాని అమరావతి పరిధిలోని రాయపూడిలో శాశ్వత భవనంలోనికి మారనున్నట్లు తెలిపారు. అలాగే పోస్టు ద్వారా డిగ్రీలు కావాలని దరఖాస్తు చేసిన వారికి ఈ నెల 8 వ తేది నుండి స్పీడ్ పోస్ట్ ద్వారా పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి ప్రసాద్ బాబు, డాక్టర్ శరత్ చంద్ర, డాక్టర్ మమత, చెన్ను బాలచందర్ ఇతర ఇగ్నో సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వైద్యసేవలు తక్షణమే పునరుద్ధరించాలి- జి.కోటేశ్వరరావు డిమాండ్







**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆరోగ్యశ్రీ పథకం క్రింద ప్రవేటు ఆసుపత్రులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 3 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించి ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం లెనిన్ సెంటర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 23 నెలల కాలవ్యాధిలో రాష్ట్రంలో ప్రవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు ఆరోగ్యశ్రీ పథకం క్రింద వారికీ రావాల్సిన బకాయిల కోసం 2024 , 2025 అక్టోబర్ నెలలో మరల ఇప్పుడు ఏప్రిల్ 1 వ తేదీ నుండి ఇలా 3 పర్యాయాలు వారి ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలుపుదల చేసి సమ్మె చేయడం జరిగినదని అయన తెలియజేసారు. దీనిని బట్టి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం పట్ల ఎంత శ్రద్ధ కనబరుస్తుందో అర్థం అవుతుందని ఎద్దేవా చేసారు. గత అక్టోబర్ లో ప్రవేటు ఆసుపత్రుల వారు సమ్మె చేసిన్నపుడు ఆనాటికి ఉన్న 2700 కోట్ల బకాయిలను డిసెంబర్ నాటికీ తీరుస్తామని హామీ ఇచ్చి సమ్మె విరమింపజేసినా ప్రభుత్వం వారు చెప్పిన గడువు పూర్తయి 3 మాసాలు గడచినా ఇప్పటివరకు ఎటువంటి చెల్లింపులు చేయకపోవడం వారి చిత్తశుద్ధికి నిదర్శనంగా ఉందని విమర్శించారు. ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర వ్యాప్తముగా ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సేవలను పొందుతున్న పేద, మధ్యతరగతి రోగులు తీవ్రముగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. ఆరోగ్యశ్రీ బకాయిలు 3 వేల కోట్లకు చేరుకోవడంతో ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ వారు చెబుతున్నట్లు పెరుగుతున్న నిర్వహణ ఖర్చులు, సిబ్బంది జీతాలు, ఔషదాలు మొదలగు వాటి వలన ఆసుపత్రుల నిర్వహణ కష్టదాయకంగా మారిందని వీటిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి, వైద్య శాఖ మంత్రి వెంటనే జోక్యం చేసుకొని వారికీ చెల్లించాల్సిన 3 వేల కోట్ల బకాయిలను చెల్లించి ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించాలని సిపిఐ విజయవాడ నగర సమితి తరపున ప్రభుతాని డిమాండ్ చేసారు. రాష్ట్రము లోని కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్య వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగునైనా సదుపాయలు కల్పించడం, ఉన్న వైద్య సేవలను సరయూన రీతిలో ప్రజలకు అందుబాటులో ఉంచడం పూర్తిగా వైఫల్యం చెందిందని. ఇటువంటి పరిస్థితులలో ప్రజలు వారి జీవించే హక్కు కోసం లక్షలు వెచ్చించి ప్రవేటు వైద్యనీ ఆశ్రయించాల్సిన పరిస్థితికి ప్రభుత్వం తీసుకువచ్చిందని అయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వారి బేషజాలు విస్మరించి గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించి తద్వారా కాలేజీలకు అనుసంధానంగా ఉండేటటువంటి ప్రభుత్వ వైద్యశాలల ద్వారా పేద ప్రజలకు వైద్య సేవలను అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమానికి నగర సహాయ, నక్క వీరభద్రరావు అధ్యక్షత వహించగా, నగర సహా య కార్యదర్శి లంక దుర్గారావు వందన సమ్పర్పణ చేసారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, కె.వి.భాస్కరరావు, తాడి పైడయ్య, మూలి సాంబశివరావు, పంచాదర్ల దుర్గంబ,అప్పూరుబోతు రాము, కొట్టు రమణారావు,సంగుల పేరయ్య, కార్యవర్గ సభ్యులు డి.వి.రమణ బాబు, తూనం వీరయ్య, కోడలి ఆనందరావు, ఓర్సు భారతి, దోనేపూడి సూరిబాబు, దుగ్గిరాల సీతారావమ్మ, ఎస్.కె.నజీర్, మరియు నగర నాయకులు ఎస్.కె.అలీ, పడాల కనకారావు, నీలం భాగ్యలక్ష్మి, లంక ప్రసాద్, మూలి శివన్నారాయణ, బందెల రాజు, రాచకుల శ్రీనివాసరావు, డి.శ్రీనివాసరావు , బోర రామకృష్ణ, మోకా దుర్గారావు, దుర్గాసి రావణమ్మ, మురుగేషన్ రాము, పగిడికత్తుల రాము, మద్దెల గుర్నాధం, ఎస్.కె.బాషా, సయ్యద్ అప్సర్, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కె.ఆర్.ఆంజనేయులు, చీర్ల రామస్వామి, బెవర శ్రీను, కె. విజయ్ , బత్తుల తిరుపతయ్య, జి.రవికుమార్, జి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షా కేంద్రాల్లో వీసీ తనిఖీ.



**మచిలీపట్నం ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డిగ్రీ నాల్గవ సెమిస్టర్ పరీక్షా కేంద్రాల ను కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ తనిఖీ చేశారు. మంగళవారం స్థానిక పద్మావతి మహిళా కళాశాల, ఆదిత్య డిగ్రీ కాలేజీ, వెంకటేశ్వరా డిగ్రీ కళాశాలలో పరీక్షల నిర్వహణా తీరును, పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కె. రాంజీ కొన్ని సూచనలు చేశారు. ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు..

## ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై వైసిపి దాడులను ఖండించిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైసీపీ చేస్తున్న అరాచకాలను ప్రశ్నించినందుకు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై వైసీపీ మూకలు దాడి చేయడాన్ని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై వైసీపీ చేస్తున్న దాడి పిరికిపంద చర్య అన్నారు. అప్రజాస్వామిక చర్య అంటూ అభివర్ణించారు. ప్రజాస్వామ్యంపై ఏమాత్రం వైసీపీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డికి, ఆ పార్టీ నాయకులకు విశ్వాసం లేదని ఇటువంటి ఘటనలు రుజువు చేస్తాయన్నారు. పత్రిక ధర్మం ప్రకారం ప్రజల పక్షాన నిలిచి వైసిపి అరాచకాలను ప్రశ్నించడం తప్పా? అంటూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై వైసిపి చేస్తున్న దాడులపై ఎంపీ కేశినేని శివనాద్ మండిపడ్డారు. పత్రికా సంస్థలపై దాడులకు పాల్పడటం, రౌడీయిజం చేయడం ప్రజలు ఎప్పటికీ హర్షించరన్నారు. రానున్న కాలంలో వైసిపి, ఆ పార్టీ పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి పై దాడులకు పాల్పడిన వారిని ప్రభుత్వపరంగా కఠినంగా శిక్షించడం ఖాయమన్నారు.

## కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డొచ్చే ఆటంకాలను తొలగించండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డొచ్చే ఆటంకాలను తొలగించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా టిక్కల రోడ్డు నిర్మల కాన్వెంట్ రోడ్ పాలిటెక్నిక్ కాలేజ్ రోడ్ లో ఎలా కాలేజీ రోడ్ ఈఎస్ఐ హాస్పిటల్ గుణదల ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో నగరంలో జరుగుతున్న డీసిల్టింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షం కురిసినప్పుడు రోడ్డుపైన నీటి నిల్వలు ఉండే ప్రాంతాలలో నిర్మలా కాన్వెంట్ పెనమనేని పాలీ క్లినిక్ రోడ్ ఈఎస్ఐ హాస్పిటల్ తరచుగా ఉంటాయి కాబట్టి ముఖ్యంగా అటువంటి ప్రాంతాలలో డీసిల్టింగ్ పనులను పూర్తిస్థాయిలో చేయాలని, రానున్న వర్షాకాలంలో వర్షాలు పడిన రోడ్డుపైన నీటి నిల్వలు ఉండకుండా కాలువల్లో నీటి ప్రవాహంలో ఎటువంటి అంతరాయం ఉండకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్ నుంచి పుల్లేటి కాలువ వరకు వెళ్లే నీటి ప్రవాహంలో అడ్డొచ్చే ఆటంకాలను తొలగిస్తూ నీటి ప్రవాహంలో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ షమ్మీ, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇన్చార్జ్ పి. సత్యకుమారి, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ పి.మోహన్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాల నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి డ్వాక్రా మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సోలార్ దీది సువర్ణ అవకాశం

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతి డ్వాక్రా మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సోలార్ దీది సువర్ణ అవకాశం అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలో స్వయం సహాయక బృందాల మహిళలతో ప్రధానమంత్రి సూర్యఘర్ బిజిలి యోజన పథకం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ప్రతి డ్వాక్రా మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు విజయవాడ నగర పాలక సంస్థ ఎల్లప్పుడూ శిక్షణ కార్యక్రమాలు కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధిలో తోడ్పడుతుందని అన్నారు. అందులో భాగంగా ప్రధానమంత్రి సూర్యఘర్ బిజిలి యోజన పథకం ద్వారా ప్రజలు వారి ఇంటి పైన పెట్టుకునే సోలార్ ప్యానల్స్ ను ఫిట్టింగ్ చేయించేందుకు బయట టెక్నీషియన్లు తక్కువమంది ఉన్నందున డ్వాక్రా మహిళలకు సోలార్ ప్యానల్స్ ఫిట్టింగ్ చేసేందుకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారికి నైపుణ్యాన్ని కల్పించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. సోలార్ దీది పేరుతో ప్రధానమంత్రి మహిళలకు సోలార్ ప్యానల్స్ అమర్చేందుకు వారికి సరిపడా ఫిట్టింగ్, హెల్పింగ్, వెండింగ్ అను మూడు క్యాటగిరీలలో శిక్షణను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కావున డ్వాక్రా మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ కార్యక్రమాల్లో దరఖాస్తు చేసుకొని తగిన శిక్షణ తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) ఎం విజయలక్ష్మి, టెక్నికల్ ఎక్స్పర్ట్ రమ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకన పారితోషికాలను సకాలంలో చెల్లించాలి - డాక్టర్ డి శ్రీను

**-రాష్ట్ర అధ్యక్షులు, డెమొక్రటిక్ పిఆర్టియు**



**విజయవాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** నూతన పరీక్షా సంస్కరణలకు అనుగుణంగా మూల్యాంకన ప్రక్రియ లో పని భారం గరిష్టంగా పెరిగినందువల్ల పదవ తరగతి పబ్లిక్ పరీక్షా పత్రాల మూల్యాంకన పారితోషికాలను పెంపుదల చేసి సకాలంలో గ్రాంట్స్ విడుదల చేయించి సక్రమంగా చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని. మూల్యాంకన కేంద్రాలలో సమర్థవంతమైన ట్యాబులు నిరంతర నెట్ సరఫరా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని మూల్యాంకన ప్రక్రియ పూర్తయ్యేలోగా పారితోషికాలు సత్వర చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు రేషనలైజేషన్ ఇత్యాది అంశాలపై అన్ని ఉపాధ్యాయ సంఘాల తో చర్చలు జరపాలని డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి. శ్రీను ఆధ్వర్యంలో నేతలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ నూతన డైరెక్టర్ తమీం అన్సరియాకి విజ్ఞప్తి చేసి వినతిపత్రం అందజేశారు విజయవాడ కేబీఎన్ కళాశాలలో నిర్వహించబడుతున్న పదవ తరగతి పరీక్షల మూల్యాంకన కేంద్రాన్ని పర్యవేక్షించడానికి విచ్చేసిన విద్యాశాఖ డైరెక్టర్ తమీం అన్సారియా కి డెమొక్రటిక్ పిఆర్టియు నేతలు మొదట పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావించామని రాష్ట్ర అధ్యక్షులు డా.డి శ్రీను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యన్ టి ఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి నాగరాజు, కోట సుందర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలు చెప్పలేక వక్రభాష్యాలు

**-ఎన్టీఆర్ జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి, శిరసాని ప్రకాష్**



**విస్సన్నపేట,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** మావిగన్ గా మచిలీపట్నం విజయవాడ గుంటూరు లను కలుపుకొని రాష్ట్ర రాజధాని అందించే ఆలోచనను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన రెడ్డి చెప్పడం జరిగిందని ఎన్టీఆర్ జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి శిరసాని ప్రకాష్ తెలిపారు. అయితే స్వామి కార్యం స్వకార్యం రెండు లబ్ధి పొందే విధంగా వైసీపీ కుటుంబ మహిళల పట్ల వక్ర భాష్యం చెప్పటం దురదృష్టకరమని ఆయన అన్నారు. రవి గాంచని చోట కవిగాంచును అన్న చందంగా మారుమూల ప్రాంతాల నుండి కూడా మీడియా సోదరులు వార్తలు సేకరించి ఎండ వాన చలి వరదలు గాలులు గాడ్పులలో కూడా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆడియో వీడియోల రూపంలో వార్తలు అందించడం జరుగుతుందని మీడియా పట్ల తమకు ఎంతో గౌరవం ఉన్నదని అందరిని సమానంగానే చూస్తామని సభ్యత సంస్కారం లేకుండా మన ఛానల్ ద్వారా ఏమి చెప్పినా చూసే వాళ్ళు ఉంటారులే అనే విధంగా మహిళలను అవమానించడం దురదృష్టకరమని మహిళలను గౌరవించే భారతావనిలో వక్ర భాష్యాలు వల్లించటం ప్రతి అమ్మ అక్క చెల్లి అందరూ చూస్తూనే ఉన్నారని అందరూ గమనిస్తూనే ఉన్నారు అన్నారు. సమాజంలో మంచి జరిగినా చెడు జరిగిన ప్రతిదీ భవిష్యత్తు తరాలు ప్రతి ఒక్కరిని గుర్తుంచుకోవడం జరుగుతుందన్నారు.

# ఆ'ధర'ణ లేక అన్నదాత విలవిల

**మొక్కజొన్న పంటకు లభించని మద్దతు ధర**

**ఏర్పాటు కాని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు**



- మైలవరం ఏఎంసి లో 200 లారీలకు సరిపడా మొక్కజొన్న నిల్వలు
- మార్ ఫెడ్ మీనమేషాలు.......!
- మైలవరంలో దళారులు ఇష్టారాజ్యం
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- ప్రభుత్వం పట్టించుకోవాలంటూ మొరపెట్టుకుం టున్న రైతులు





(వార్తాప్రభ,బ్యూరో చీఫ్)

**మైలవరం,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** రబీలో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు మద్దతు ధర దక్కడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో మార్కెట్లో పంటను నష్టానికి అమ్ముకోవాల్సి వస్తోంది.నెల రోజుల క్రితం వరకు క్వింటా రూ.2,400 వరకు ధర పలుకగా ప్రస్తుతం రోజు రోజుకు ధర పతనమవుతోంది. ప్రస్తుత మార్కెట్లో క్వింటా రూ.17 వేలకు మించి పలకడం లేదని రైతులు వాపోతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో ఈ ఏడాది 23,547 హెక్టార్లలో రైతులు మొక్కజొన్న సాగు చేస్తున్నారు.దీంతో సుమారు 2 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.మైలవరం మండలంలోని ఇబ్రహీంపట్నం, జి.కొండూరు,మైలవరం మండలాల్లో 10 వేల ఎకరాలకుపైగా మొక్కజొన్న సాగవుతుంది.మైలవరం మండలం లో మాత్రం ఎక్కువగా సీడ్ ప్రొడక్ట్ మొక్కజొన్న సాగవుతుంది.మొత్తం 120 రోజుల పంటకాలం కలిగిన పైరులో ఆయా మండలాల్లో కోత, నూర్పిడి పనులు దాదాపు పూర్తికావచ్చాయి. కొనేనాథుడు లేక కల్లాల్లో పంటను ఉంచి రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు.

**మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న నిల్వలు:** ఎన్టీఆర్ జిల్లా మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డులో సుమారు 200 లారీలకు సరిపడా మొక్కజొన్నలు ఆరబోసి ఉన్నాయి. పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అండగా ఉండాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతులు గగ్గోలు పెడుతు న్నారు.

**దళారులు ఇష్టారాజ్యం:** ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డులో దళారులు ధర విషయంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మద్దతు ధరకంటే చాలా తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. మొక్కజొన్నలను ఆరబోసి రోజుల తరబడి ఎదురుచూస్తున్న రైతులు విసిగి వేసారిపోతున్నారు.కొనుగోలు కేంద్రాల ఊసేలేక పోవడంతో రైతులు దళారుల చేతుల్లో మోసపోక తప్పడం లేదు.చివరకు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.ఉదయం నుంచి సాయంత్రం వరకు కలాల్లో దిగుబడులు ఆరబోసుకుని గింజల నాణ్యతను కాపాడుకునేందుకు అగచాట్లు పడుతున్నారు.వాతావరణంలో మార్పు సంభవిస్తే పట్టాలులు కప్పుకోవడం వంటి పనుల్లో నిమగ్నమయ్యారు. మార్కెట్లో ధర లేకపోవడంతో దిగుబడులను సురక్షిత ప్రాంతాల కు తరలించుకునేందుకు అదనపు భారం పడుతుండటంతో ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసి మొక్కజొన్న దిగుబడులు విక్రయించి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

> మొక్కజొన్న రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారు.అకాల వర్షాలతో పంట దెబ్బతినడం, మద్దతు ధర లభించకపోవడం మరియు దళారుల దోపిడీ కారణంగా ఎకరాకు రూ.10 నుంచి 14 వేల వరకు రైతులు నష్టపోతు న్నారు.మార్క్‌ఫెడ్ (Markfed) నుంచి కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో, దళారులు క్వింటాకు రూ. 700 వరకు కోత విధిస్తూ తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు.దీంతో రైతులు అప్పుల పాలైయ్యామని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం పట్టించుకోవాలంటూ రైతులు మొర పెట్టుకుంటున్నారు.
> వివరాలలోకేలైతే............!

**మార్కెట్ యార్డ్ నిండా మొక్కజొన్న ఆరబోసి ఉంది కొనేనాథుడు లేదు:**

**-రాయల సత్యనారాయణ-రైతు(చంద్రాల)**



మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిండా మొక్కజొన్న ఆరబోసి ఉంది. కొనే నాథుడులేదు.దళారులు రూ.1600 కి ఇస్తావా, 1700 కి ఇస్తావా అని అడుగుతున్నారు.ఇలా అయితే మా అప్పులు ఎలా తీరుతాయి? మేము ఎలా బ్రతకాలి.ధాన్యం ధరకంటే మొక్కజొన్న ఎక్కువ ధర ఉంటుంది. అలాంటిది ధాన్యం ధరకంటే దారుణంగా అడుగుతున్నారు. ఇందుకే గా రైతులు అప్పుల భాద భరించలేక ఆత్మహత్యలు చేసుకునేది.ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన మొక్కజొన్న లను మద్దతు ధరకు కొనుగోలు చేయాలి.

**ఏంటండీ ఈ దారుణం...?రూ.700 తగ్గించి అడుగుతున్నారు:**

**-బేరంగుల అంకరాజు,రాయల వెంకటేశ్వరరావు,మురళీ కృష్ణ(రైతులు)**



మొక్కజొన్నలకు మద్దతు ధర రూ.2400 ఉంటే దళారులు రూ. 700 లు తగ్గించి అడుగు తున్నారు.ఏంటండీ ఈ దారుణం...? ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం వల్లే గా దళారులు అడ్డగోలు ధరకు అడుగుతున్నా రు.మైలవరం ఏఎంసి లో వందల లారీలకు సరిపోయే మొక్కజొన్నలు అరబోసి ఉన్నాయి. ఇక్కడ ఖాళీ లేక కొందరు ఆర్ అండ్ బి రోడ్ల పైన మరి కొందరు పొ లాల్లో అరబో సుకుని ఉన్నా రు. మా పరిస్థితి ఏమిటో మాకే అర్థం కావడం లేదు. మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా వర్షం రావడంతో పంటను కాపాడుకోవడానికి రైతులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో ఇక్కడకి వచ్చి చుస్తే అర్థమవుతుందని రాజులపాటి కోటేశ్వరరావు తదితర రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.



మైలవరం ఏ ఎం సి లో భారీగా పేరుకుపోయిన మొక్కజొన్న నిల్వలు

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు - కమిషనర్ సత్యనారాయణ



**కాకినాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** రానున్న వేసవికాలంలో నగర ప్రజలకు త్రాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఉదయం సామర్లకోట వాటర్ స్టోరేజ్ ప్లాంట్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్.ఈ) పి. వెంకట్రావు, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి రిజర్వాయర్లలో నీటి నిల్వ పరిస్థితులను కమిషనర్ సమీక్షించారు. సామర్లకోట రిజర్వాయర్‌లో నిల్వ చేసిన నీటిని శుద్ధి చేసి నగరంలోని పలు ఓవర్ హెడ్ ట్యాంకులకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అలాగే అరట్లకట్ట రిజర్వాయర్‌లో కూడా నీటి నిల్వ కొనసాగుతున్నదని వివరించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. కాలువలను మూసివేసి రిజర్వాయర్లలో నీటిని నిల్వ చేసి, అవసరానికి అనుగుణంగా నగరంలోని వాటర్ ట్యాంకులను నింపే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఈ పి. వెంకట్రావు మాట్లాడుతూ, వేసవిలో నీటి ఎద్దడి రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఎక్కడైనా త్రాగునీటి సమస్యలు తలెత్తితే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసే చర్యలు కూడా సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ... శ్రీవారి సర్వదర్శనానికి 6 గంటలే!

**తిరుమల,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** తిరుమల పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. శ్రీవారి సర్వదర్శనానికి కేవలం 6 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. ముందు రోజుతో పోలిస్తే రద్దీ కాస్త తగ్గడంతో భక్తులు త్వరగా స్వామివారిని దర్శించుకోగలుగుతున్నారు. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం, నిన్న సోమవారం (ఏప్రిల్ 6) శ్రీ వేంకటేశ్వర స్వామిని మొత్తం 77,294 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 26,796 మంది తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఒక్కరోజే శ్రీవారి హుండీకి కానుకల రూపంలో రూ. 4.75 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు ప్రకటించారు.

## ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా నలుగురికి ఉపాధి కల్పిస్తున్న సాగర్ స్టూడియోస్ అధినేత

-హనుమాన్ జంక్షన్ లో ఘనంగా జరిగిన జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తానే ఒక నలుగురికి ఉపాధి చూపించే స్థాయికి ఎదిగిన అంబళ్ళ వెంకట రంగారావు పదిమందికి ఆదర్శంగా నిలిచారాని వైష్ణవి స్టూడియో అధినేత,హనుమాన్ జంక్షన్ ఫోటోగ్రాఫర్స్ & వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చక్రపాణి విజయకుమార్ అన్నారు.సాగర్ స్టూడియో అధినేత అంబళ్ళ వెంకట రంగారావు ( తాత ) జన్మదినోత్సవ వేడుకలు హనుమాన్ జంక్షన్ లో ఆదివారం రాత్రి మిత్రులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ నేటి జీవన విధానంలో ఫోటోగ్రఫీ రంగం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందని అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ లయన్ తాడి రంగారావు మాట్లాడుతూ అంబళ్ళ వెంకట రంగారావు తనదైన శైలిలో రోజ రోజుకు ఫోటోగ్రఫీ రంగంలో మెలుకువలు నేర్చుకుంటూ సేవా దృక్పథంతో ఫోటోగ్రఫీ రంగంలో నెంబర్ వన్ గా నిలిచారాని ప్రశంసించారు. ఈ సందర్భంగా వెంకట రంగారావు ను పలువురు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ కళ్లేపల్లి నారాయణరావు,సీనియర్ ఫోటోగ్రాఫర్లు వల్లభనేని ప్రభాకరరావు, వేల్పూరి రంగబాబు, గార్లపాటి రాజేశ్వరరావు,పింగళి జోజిబాబు,కోలపల్లి మల్లేశ్వరరావు, నోచర్ల అంజనీ కుమార్,తవ్వా సురేష్,కొప్పుల మహేష్, వీర్ల జోజిబాబు,దాసరి కళ్యాణ్,లక్కపాముల అమృతరాజ్ తదితరులు పాల్గొన్నారు. కాగా పెరికీడు వంతెన వద్ద కుటుంబసభ్యులు, స్నేహితుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.

## ఆపరేషన్ మొబి ట్రాకుతో భారీగా సెల్‌ఫోన్ల రికవరీ

**650 మొబైల్స్ బాధితులకు అందజేత**



**కాకినాడ,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా పోలీసులు చేపట్టిన "ఆపరేషన్ మొబి ట్రాక్"లో భాగంగా భారీ స్థాయిలో మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు తిరిగి అందజేశారు. మంగళవారం కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 1 కోటీ 10లక్షల 50 వేల విలువైన 650 మొబైల్ ఫోన్లను యజమానులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నెట్‌వర్క్ నిఘా, డేటా విశ్లేషణ పద్ధతులను వినియోగించి ఈ విజయాన్ని సాధించామని తెలిపారు. CEIR (Central Equipment Identity Register) పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఈ మొబైల్ ఫోన్లు ట్రేస్ చేసి రికవరీ చేసినట్లు చెప్పారు.ఇప్పటి వరకు నిర్వహించిన 11 విడతల్లో మొత్తం 6 కోట్ల 48 లక్షల 27 వేల విలువైన 4,001 మొబైల్ ఫోన్లు రికవరీ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ ఆపరేషన్ విజయానికి డిజిటల్ ఫోరెన్సిక్స్, జిపిఎస్ ట్రాకింగ్,ఐఎంఇఐ ట్రేసింగ్, సైబర్ నిఘా టూల్స్ ముఖ్య కారణమని పేర్కొన్నారు. జిల్లాలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు జజు×= పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం వల్ల ఫోన్లను త్వరితగతిన గుర్తించి తిరిగి అందజేయగలిగామని తెలిపారు. మొబైల్ రికవరీ విషయంలో రాష్ట్ర స్థాయిలో కాకినాడ జిల్లా మంచి ప్రగతి సాధించిందని అన్నారు.

**సైబర్ మోసాలపై పోలీసుల సూచనలు:** సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం అపరిచిత వీడియో కాల్స్, ఫిషింగ్ కాల్స్ లేదా అనుమానాస్పద ఇమెయిల్స్‌కు స్పందించవద్దని సూచించారు. మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలని, లేకపోతే ఎఎవతీ–ఎతీఅఎవ.ౖశీఙ.అఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని 3ఎస్పీ సూచించారు.

**మొబైల్ పోయినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:** మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే బ్యాంకు ఖాతాలను సురక్షితంగా ఉంచడం, సిమ్‌ను డిసేబుల్ చేయించడం, పాస్‌వర్డు మార్చడం, ఖీఱఅస వీఎ ణవజఱఎవ లేదా ఖీఱఅస వీఎ ఱూష్ట్రశీవ వంటి సేవల ద్వారా ఫోన్‌ను ట్రాక్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచించారు.

**సెకండ్ హ్యాండ్ ఫోన్ల కొనుగోలులో జాగ్రత్తలు:** ఫోన్ బిల్లు, బాక్స్ మరియు విక్రేత వివరాలు పరిశీలించకుండా కొనుగోలు చేయకూడదని, అపరిచితుల నుండి కొనుగోలు చేయడం వల్ల సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఉందని ఎస్పీ బిందు మాధవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏఆర్ శ్రీనివాస్, కాకినాడ ఏఎస్పీ మనీష్ పాటిల్ దేవరాజ్, స్పెషల్ బ్రాంచి డీఎస్పీ కెవి. సత్యనారాయణ, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ డి. దుర్గా శేఖర్ రెడ్డి, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాస్, జిల్లా పీఆర్వో ఆర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు షాపు వ్యాపారులతో వ్యవసాయ అధికారుల సమావేశం...



**కృత్తివెన్ను,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** బంటుమిల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు వారి కార్యాలయం నందు మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి వారిచే ఎరువులు షాపు యజమానులకు మరియు వ్యవసాయ పరపతి సంఘముల సెక్రెటరీలకు వచ్చే ఖరీఫ్ సీజన్ పంటకు సంబంధించి ఎరువులు సప్లై మరియు ఎఫ్ సి ఓ ,1985 ప్రకారం పాటించవలసిన నిబంధనలు గురించి వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సలహా ప్రకారం 1.వరి నాటు వేసినప్పుడు ఒకటో విడతగా ఎకరానికి 30 కేజీలు. 2. నాటేసిన 30 రోజులకు రెండో విడతగా ఎకరానికి 30 కేజీలు. 3.నాటేసిన 60 రోజులకు మూడవ విడతగా ఎకరానికి 30 కేజీలు వాడాలని వివరించారు.యూరియాను రైతులు అధిక వాడకం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి వివరించి ఉన్నారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులు యూరియా వాడకం పై ముందస్తు ప్రణాళికను తయారు చేసుకొనుటకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ .పద్మావతి మరియు వ్యవసాయ అధికారి (టెక్నికల్),సి .శాంత ఎరువులు షాపు యాజమానులతో యాక్షన్ ప్లాన్ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, బంటుమిల్లి ఎన్ . రమాదేవి బంటుమిల్లి మరియు కృత్తివెన్ను మండలాల వ్యవసాయ అధికారులు ఎరువుల షాపుల యజమానులు వ్యవసాయ సహకార సంఘముల సెక్రెటరీలు, కృత్తివెన్ను బంటుమిల్లి మండలాల గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు..

## ఇది భారత్ గర్వించదగిన క్షణం: సీఎం చంద్రబాబు

**అమరావతి,ఏప్రిల్ 7 (వార్తాప్రభ) :** కల్పక్కంలో స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ అణు రియాక్టర్ (ౖఖీదీ=) క్రిటికాలిటీని సాధించడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ క్షణమని, దేశ పౌర అణు ప్రస్థానానికి ఇదొక గొప్ప ప్రోత్సాహమని ఆయన అన్నారు. ఈ చరిత్రాత్మక విజయం సాధించిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో స్పందిస్తూ, "భారత అణు కార్యక్రమం రెండో దశలో ఇది ఒక కీలక ముందడుగు. ఈ విజయంతో మన దేశంలో ఉన్న విస్తారమైన థోరియం నిల్వలను మూడో దశలో వినియోగించుకోవడానికి మరింత చేరువయ్యాం" అని వివరించారు. ఈ పరిణామం దేశ దీర్ఘకాలిక ఇంధన భద్రతకు మార్గాన్ని బలోపేతం చేస్తుందని అభిప్రాయపడ్డారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188